RNI NO : TEL TEL2023/46567

# అక్షర వేదం

తెలుగు దిన పత్రిక

ప్రతి అక్షరం ప్రజల పక్షం

www.aksharavedam.com

విలేకరులు కావలెను

తెలంగాణ ప్రాంతం అన్ని జిల్లాల నుండి స్టాఫ్ రిపోర్టర్లు, జిల్లా ఇంచార్జిలు, మండల రిపోర్టర్లు అర్జెంటుగా కావలెను అనుభవం ఉన్నా లేకున్నా తీసుకోబడును.

చీఫ్ ఎడిటర్: పందిల్ల రవీందర్ (9030653934)

ఎడిటర్ : పొన్నం ప్రసాద్ గౌడ్ (9666992524)

కరీంనగర్ సంపుటి : 03 సంచిక - 198 పేజీలు - 08 వెల - 02/- మంగళవారం 10 జూన్ 2025

## కొత్త మంత్రులకు శాఖల కేటాయింపు

- శాఖల పునర్వ్యవస్థీకరణ కూడా చేపట్టే అవకాశం
- అసమ్మతి రాగాన్ని అధిష్టానం ముందుంచే యత్నం
- అధిష్టానం పెద్దల అనుమతి కోసం ఢిల్లీకి సిఎం



**అక్షరవేదం/హైదరాబాద్,జూన్9:** మంత్రివర్గ విస్తరణ చేసినా వారికి శాఖల కేటాయింపు కోసం మరోమారు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఢిల్లీ పెద్దలను కలువనున్నారు. సొంతంగా శాఖల కేటాయింపు చేసుకునే స్వేచ్ఛ కాంగ్రెస్‌లో ముఖ్యమంత్రులకు లేదు. అందుకే రాహుల్ బృందాన్ని కలిసి చర్చించాల్సి ఉంది. ఈ క్రమంలో కొత్తగా కేబినెట్‌లోకి తీసుకున్న మంత్రుల శాఖల కేటాయింపుపై ఆయన అధిష్టానంతో చర్చించనున్నట్లు సమాచారం. ఇందుకోసం సిఎం ఢిల్లీ పర్యటన అనివార్యం అయ్యింది. అలాగే పార్టీ కార్యవర్గ విస్తరణపై చర్చించనున్నట్లు తెలియవచ్చింది. స్థానిక సంస్థల ఎన్నికల ముందు ఎస్సీ వర్గీకరణ, బీసీ కులగణనపై భారీ బహిరంగ సభలు పెట్టాలని కాంగ్రెస్ నిర్ణయించింది. దీనికి సంబంధించి సభల తేదీలను ఫైనల్ చేసే అవకాశం ఉన్నట్లు సమాచారం. దీనికితోడు మంత్రివర్గంలో చోటు కోసం యత్నించి విఫలం అయిన వారి నిరసనలపైనా చర్చించనున్నట్లు సమాచారం. రాష్ట్ర మంత్రివర్గంలో కొత్తగా చోటు దక్కించుకున్న ముగ్గురికి నేడో, రేపో శాఖలు కేటాయించే అవకాశం ఉందని ప్రభుత్వ వర్గాలు వెల్లడించాయి. ఆదివారం పొద్దు పోయాక కొత్త మంత్రులకు శాఖలు కేటాయిస్తారనే ప్రచారం సాగింది. సామాజిక మాధ్యమాల్లో వారికి ఏయే శాఖలు కేటాయిస్తారో కూడా ప్రచారం జరిగింది. అయితే ప్రభుత్వం మాత్రం ఆయా మంత్రులకు శాఖల కేటాయింపుపై సోమవారం లేదా మంగళవారం ప్రకటించే అవకాశం ఉన్నట్లు తెలిసింది.

మిగతావి 2లో

## మోదీ 11 ఏళ్ల పాలనను స్వర్ణయుగం

- ఆర్థిక పునరుద్ధరణ,జాతీయ భద్రతకు పెద్దపీట
- స్వయం సమృద్ధి దిశగా దేశం శీఘ్రంగా పురోగమిస్తోంది
- మోడీ పాలనపై హోంమంత్రి అమిత్ షా వెల్లడి



**అక్షరవేదం/న్యూఢిల్లీ, జూన్ 09:** ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో 11 ఏళ్ల పాలనను స్వర్ణయుగంతో కేంద్ర హోంమంత్రి అమిత్‌షా పోల్చారు. చెక్కుచెదరని సంకల్పం, అవిశ్రాంత కృషి, ప్రజాసేవ పట్ల అంకిత భావంతో కూడిన స్వర్ణయుగంగా మోదీ పాలనను పేర్కొన్నారు. మోదీ ప్రభుత్వం మూడోసారి బాధ్యతలు చేపట్టి ఏడాది పూర్తయిన సందర్భంగా అమిత్‌షా సామాజిక మాధ్యమం ఎక్స్‌లో

మిగతావి 2లో

## నిబంధనల మేరకే కాళేశ్వరం నిర్మాణం

- కేబినేట్ ఆమోదంతోనే నిర్మాణానికి ఆమోదం
- సిడబ్ల్యూసి, మహారాష్ట్ర అభ్యంతరాలతో మేడిగడ్డకు మార్పు
- సమిష్టి నిర్ణయంతోనే మేడిగడ్డ నిర్మాణం
- అధికారులు, నిపుణులతో చర్చించాకే కార్యాచరణ
- కమిషన్ ముందు హరీష్ రావు వాంజ్మూలం
- ఆధారాలు కూడా సమర్పించానని మీడియాకు వెల్లడి



**అక్షరవేదం/హైదరాబాద్,జూన్9:** మంత్రివర్గం ఆమోదంతోనే అన్ని బ్యారేజీల నిర్మాణం జరిగిందని చెప్పారు. తమ్మిడిహట్టి వద్ద నీటి లభ్యత సమస్య వల్లే రీడిజైనింగ్ చేసినట్లు కమిషన్‌కు తెలిపినట్లు హరీష్ రావు చెప్పారు. వాప్కోస్ ద్వారా సర్వే చేయించిన తర్వాతే ప్రాజెక్టు స్థలం మారిందని తెలిపారు. మేడిగడ్డ నుంచి ఎల్లంపల్లికి నేరుగా నీరు తరలించవద్దని మాత్రమే విశ్రాంత ఇంజినీర్లు

మిగతావి 2లో



## బస్ పాస్‌దారులకు ఆర్టీసీ షాక్

- భారీగా పెరిగిన పాస్ ధరలు

**అక్షరవేదం/హైదరాబాద్,జూన్9:** ప్రయాణికులకు తెలంగాణ ఆర్టీసీ బిగ్ షాక్ ఇచ్చింది. బస్ పాస్ ఛార్జీలను పెంచింది. బస్ పాస్ ఛార్జీలను 20 శాతం మేర పెంచుతూ టీజీఎస్‌ఆర్టీసీ సోమవారం కీలక నిర్ణయం తీసుకుంది. సాధారణ ప్రజలతోపాటు- స్టూడెంట్ పాస్ ధరలను సైతం పెంచింది. ప్రస్తుతం ఆర్డినరీ బస్ పాస్ నెలకు రూ.1,150 ఉండగా.. దానిని రూ. 1,400కు పెంచింది. అలాగే

మిగతావి 2లో

## ప్రభాకర్ రావు స్టేట్‌మెంట్ బయటపెట్టాలి

- ఎందరో కార్యకర్తల ఉసురు పోసుకున్న దుర్మార్గుడు
- జడ్జిలతో సహా ఎందరో ఫోన్లు ట్యాప్ చేసిన నీచుడు
- ప్రభాకర్ రావుకు అమెరికాలో కెసిఆర్ కుటుంబం కౌన్సింలింగ్
- కాంగ్రెస్ పాలనలో ఒక్క అవినీతి కేసు కూడా గట్టెక్కడం లేదు
- కేంద్ర హోంశాఖ సహాయమంత్రి బండి సంజయ్



**అక్షరవేదం/హైదరాబాద్,జూన్9:** మాజీ ఐపీఎస్, మాజీ ఇంటెలిజెన్స్ చీఫ్ ప్రభాకర్‌రావు .. నీచుడు, అతను మామూలోడు కాదు, ఎంతో మంది ఉసురుపోసుకున్నాడని కేంద్ర హోంశాఖ సహాయమంత్రి బండి సంజయ్ తీవ్ర స్థాయిలో ఆరోపణలు గుప్పించారు. పథకం ప్రకారమే ప్రభాకర్ రావు లొంగిపోయి సిట్ విచారణకు హాజరయ్యాడన్నారు. అమెరికాలోనే ప్రభాకర్ రావుకు కేసీఆర్ కుటుంబంతో కౌన్సిలింగ్ తంతు పూర్తయ్యిం దని బండి వ్యాఖ్యానించారు. మాలాంటి అనేక మంది కార్యకర్తల ఉసురుపోసుకున్న వ్యక్తి ప్రభాకర రావు అని బండి సంజయ్ ఆగ్రహం వ్యక్తం

మిగతావి 2లో




## సిఎం రేవంత్‌ను కలిసిన అడ్లూరి, రామచంద్రనాయక్

## గౌడ్‌ల సంక్షేమం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం కృషి

- నాటేందుకు సిద్ధంగా 40 లక్షల తాటి మొక్కలు
- అన్ని కులాలకు ప్రాధాన్యం ఇచ్చిన కాంగ్రెస్
- ఖమ్మంలో గౌడకుల కమ్యూనిటీ హాలుకు శంకుస్థాపనలో పొన్నం
- హాజరైన మంత్రులు భట్టి తదితరులు



**అక్షరవేదం/ఖమ్మం,జూన్9:** గౌడ్‌ల సంక్షేమం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశిస్తే.. 40 లక్షల తాటి మొక్కలు సిద్ధంగా ఉన్నాయన్నారు. గీత కార్మిక బిడ్డగా తాను మంత్రిగా పని చేస్తున్నా అని, రాబోయే కాలంలో అందరూ ఉన్నత స్థానంలో కొనసాగేలా కష్ట పడండని సూచించారు. కుల వృత్తి పరంగా చేసేవారు చేయండని, కానీ పిల్లలకు చదువే ప్రధానంగా ఉండేలా చదివించాలన్నారు. తాజా మంత్రివర్గ విస్తరణలో కూడా కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని కులాలకు అవకాశం ఇచ్చిందని మంత్రి పొన్నం పేర్కొన్నారు. ఖమ్మం జిల్లా రఘునాథపాలెం మండలంలో గౌడ కమ్యూనిటీ హాల్ నిర్మాణంకు డిప్యూటీ- సీఎం భట్టి విక్రమార్క, పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్, మంత్రులు పొన్నం ప్రభాకర్, పొంగులేటి శ్రీనివాస రెడ్డిలు శంకుస్థాపన చేశారు.మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ... 'గౌడ్‌లకు సంబంధించి కమ్యూనిటీ హాల్ కట్టుకోవాలని నన్ను, మహేష్ కుమార్ గౌడ్‌ను బాలసాని

మిగతావి 2లో

## కొత్తగా వెయ్యి అంగన్‌వాడీల నిర్మాణం

- అంగన్‌వాడీల్లో చిన్నారుల ప్రవేశం
- జిల్లా కలెక్టర్లు చొరవ తీసుకోవాలి: మంత్రి సీతక్క ఆదేశాలు



**అక్షరవేదం/హైదరాబాద్,జూన్9:** అంగన్వాడీలు ఈనెల 11న తెరుచుకోనున్నాయని, అంగన్వాడీల్లో చిన్నారులు చేరేలా చర్యలు చేపట్టండని కలెక్టర్లకు మంత్రి సీతక్క ఆదేశాలు జారీ చేశారు. శిథిలావస్థలో ఉన్న అంగన్వాడీ కేంద్రాలను సమీపంలోని ఖాళీ ప్రభుత్వ భవనాల్లోకి మార్చండని సూచించారు. కొత్తగా వెయ్యి అంగన్వాడీ భవనాలు నిర్మించబోతున్నామని, వాటికి కావాల్సిన స్థలాలను సేకరించండని చెప్పారు. ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు యునిఫామ్‌లను మహిళా సంఘాలచే కుట్టిస్తున్నామని, పాఠశాల తెరిచే రోజు విద్యార్థులందరికి యునిఫామ్‌లు పంపిణీ చేస్తామని మంత్రి సీతక్క తెలిపారు. సచివాలయంలో మంత్రి సీతక్క, సీఎస్ రామకృష్ణారావు ఆధ్వర్యంలో ఇందిరా మహిళా శక్తి కార్యకలాపాలపై జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. మహిళా సంఘాలచే సోలార్ ప్లాంట్స్‌పెట్రోల్ బంక్స్ ఏర్పాటు-, నూతన మహిళ సభ్యుల గుర్తింపు, కిశోర బాలికలు-దివ్యాంగులు-వయోధిక మహిళా సంఘాల ఏర్పాటు-, ఇందిరమ్మ మహిళా శక్తి భవనాల నిర్మాణ పనుల పురోగతి, మహిళా సంఘాలచే ప్రభుత్వ పాఠశాలల స్కూల్ యునిఫామ్‌ల సరఫరా తదితర అంశాలపై మంత్రి సీతక్క సమీక్ష

మిగతావి 2లో

## మోదీ11 ఏళ్ల పాలనను స్వర్ణయుగం

(మొదటి పేజీ తరువాయి)

పోస్ట్ చేశారు. ఈ పదకొండేళ్లలో ఆర్థిక పునరుద్ధరణ, సామాజిక న్యాయం, సాంస్కృతిక గౌరవం, జాతీయ భద్రతతో కొత్త శకాన్ని దేశం చూస్తోందని అమిత్‌షా అన్నారు. బలమైన నాయకత్వం, దృఢ సంకల్పం, ప్రజాసేవ చేయాలనే తపన ఉంటే సుపరిపాలన సాధ్యమేనని మోదీ ప్రభుత్వం నిరూపించిందని వివరించారు. 2014లో పరిస్థితిని ప్రస్తావిస్తూ, ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ పగ్గాలు చేపట్టినప్పుడు దేశంలో విధానపరమైన అచేతన స్థితి, నాయకత్వ కొరత, తారాస్థాయిలో అవినీతి ఉండేదని చెప్పారు. ఆర్థిక పరిస్థితి అగమ్యగోచరంగా ఉండేదని, దిశానిర్దేశర లేని పాలన కొనసాగేదని అన్నారు. రైతులు, మహిళలు, వెనుకబడిన తరగతులు, దళితులు, అణగారిన వర్గాల అభ్యున్నతికి మోదీ విధానపరమైన నిర్ణయాలు తీసుకున్నారని తెలిపారు. ఉగ్రవాదంపై ఉక్కుపిడికిలి బిగించిందని, అవసరమైతే శత్రు భూభాగంలోకి చొచ్చుకెళ్లయినా ఉగ్రవాదులను మట్టుబెడుతుందని చెప్పారు. మోదీ 3.0 హయాంలో అభివృద్ధి, స్వయం సమృద్ధి దిశగా దేశం శీఘ్రగతిని పురోగమిస్తోందని, ప్రజల జీవితాల్లో సానుకూల మార్పులు తెచ్చేందుకు ప్రతి రంగంలోనూ మేక్ ఇండియాను నంబర్ వన్ చేసే దిశగా ప్రయాణం కొనసాగుతోందని చెప్పారు.

## బస్ పాస్‌దారుకుల ఆర్టీసీ షాక్

(మొదటి పేజీ తరువాయి)

మెట్రో ఎక్స్‌ప్రెస్ బస్ పాస్ ధర ప్రస్తుతం రూ.1,300 ఉండగా.. ఆ ధరను రూ.1,600కు పెంచింది. ఇక మెట్రో డీలక్స్ పాస్ రూ.1,450 ఉండగా.. ఆ ధరను రూ.1,800కు పెంచింది. అలాగే గ్రేటర్ హైదరాబాద్, గ్రీన్ మెట్రో ఏసీ బస్ పాస్ ధరలనూ పెంచుతూ నిర్ణయం తీసుకుంది. కొత్త బస్ పాస్ ధరలు ఈరోజు నుంచే అమల్లోకి వస్తాయని టీజీఎస్ ఆర్టీసీ స్పష్టం చేసింది. ఈ ఛార్జీల పెంపుతో నగరవాసులపై అదనపు భారం పడనుంది. మరోవైపు రేవంత్ రెడ్డి ప్రభుత్వం మహిళల కోసం మహాలక్ష్మి పేరుతో ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యాన్ని కల్పించింది. ఈ పథకం అమలుతో ఆర్టీసీ తీవ్ర నష్టాల బాటలో నడుస్తోందని ప్రతిపక్షాలు ఆరోపిస్తున్నాయి. జీతాలు కూడా ఇవ్వలేని పరిస్థితి నెలకొందని మండిపడుతున్నారు. మరోవైపు తమ జీతభత్యాలు పెంచాలంటూ ఆర్టీసీ కార్మికులు గత నెలలో సమ్మెకు పిలుపునిచ్చిన విషయం విదితమే. అయితే ఆర్టీసీ కార్మిక నేతలతో ప్రభుత్వం చర్చలు జరిపింది. దీంతో ఈ సమ్మెను ఆర్టీసీ కార్మికులు తాత్కాలికంగా వాయిదా వేశారు.ఇక అదే సమయంలో ఆర్టీసీ కార్మికుల సమ్మె పిలుపుపై సీఎం రేవంత్ రెడ్డి ఓ కార్యక్రమం వేదికగా స్పందించారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం రూ.లక్షల కోట్ల అప్పులు చేసిందని విమర్శించారు. ఆ అప్పులకు వడ్డీలు చెల్లించడంతోనే తమ ప్రభుత్వానికి వస్తున్న ఆదాయంలో కొంత భాగం వెళ్లిపోతుంద న్నారు. అలాంటి వేళ ఆర్టీసీ కార్మికులు సమ్మెకు దిగితే.. పరిస్థితి మరింత కష్టంగా మారుతోందని సీఎం స్పష్టం చేశారు. ఈ నేపథ్యంలో సమ్మెపై పునరాలోచన చేసుకోవాలంటూ ఆర్టీసీ కార్మిక నేతలకు సూచించారు. అలాంటి వేళ.. ప్రభుత్వంతో జరిగిన సమావేశంలో ఏకాభిప్రాయానికి వచ్చిన ఆర్టీసీ కార్మిక నేతలు ఈ సమ్మెను వాయిదా వేసిన సంగతి తెలిసిందే.

## కౌశిక్ రెడ్డిపై కేసు కొట్టివేతకు హైకోర్టు నిరాకరణ



**అక్షరవేదం/హైదరాబాద్,జూన్9:** భారాస ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డిపై నమోదైన కేసును కొట్టేసేందుకు తెలంగాణ హైకోర్టు నిరాకరించింది. కమలాపురం పోలీసుస్టేషన్‌లో నమోదైన కేసును కొట్టేయాలంటూ కౌశిక్‌రెడ్డి పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై విచారణ చేపట్టిన న్యాయస్థానం.. 188 సెక్షన్‌ను కొట్టేసింది. పోలీసులు నమోదు చేసిన మిగతా సెక్షన్లలో విచారణ ఎదుర్కోవాల్సిందేనని ఆదేశించింది. 2023లో అసెంబ్లీ ఎన్నికల ప్రచార సమయంలో తనను గెలిపించకుంటే కుటుంబంతో సహా ఆత్మహత్య చేసుకుంటానని కౌశిక్‌రెడ్డి వ్యాఖ్యలు చేశారు. దీనిపై నోడల్ అధికారి పోలీసులకు ఫిర్యాదు చేశారు. కౌశిక్‌రెడ్డి వ్యాఖ్యలపై ప్రస్తుతం నాంపల్లి ప్రజాప్రతినిధుల కోర్టులో కేసు పెండింగ్‌లో ఉంది. ఇప్పటికే దీనిపై కమలాపురం పోలీసులు అభియోగపత్రం దాఖలు చేశారు.

## సీఎం రేవంత్‌ను కలిసిన అడ్లూరి, రామచంద్రనాయక్

**అక్షరవేదం/హైదరాబాద్,జూన్9:** కొత్తగా రాష్ట్ర మంత్రిగా ప్రమాణస్వీకారం చేసిన నేపథ్యంలో జూబ్లీహిల్స్ నివాసంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని అడ్లూరి లక్ష్మణ్ మర్యాదపూర్వకంగా కలిసారు. తనకు మంత్రిర్గంలో చోటు కల్పించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. సిఎం కూడా అఆయనను అభినందించారు. అడ్లూరి ధర్మపురి నియోజకవర్గం నుంచి ప్రాతినిథ్యం వహిస్తున్నారు. అలాగే శాసనసభ డిప్యూటీ స్పీకర్ గా నియమితులైన నేపథ్యంలో జూబ్లీహిల్స్ నివాసంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ఎమ్మెల్యే రామచంద్ర నాయక్ మర్యాదపూర్వకంగా కలిసారు. తనకు ఉన్నత పదవిలో అవాకాం ఇచ్చినందుకు కృతజ్ఞతలు తెలిపారు. .



## కొత్త మంత్రులకు శాఖల కేటాయింపు

(మొదటి పేజీ తరువాయి)

ప్రస్తుతం ఎవరికీ కేటాయించని శాఖలనే కొత్తవారికి ఇచ్చే చాన్స్ ఉందని ప్రభుత్వ వర్గాలు తెలిపాయి. కాగా ఎవరికీ కేటాయించని శాఖలు చాలా ఉన్నాయి. అవన్నీ కూడా సీఎం వద్దే ఉన్నాయి. వాటిలో విద్య, పురపాలక, హోం, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ వెల్ఫేర్, కమర్షియల్ ట్యాక్స్, పశుసంవర్ధకశాఖ, న్యాయ, కార్మిక, మైన్స్ అండ్ జియాలజీ, క్రీడలు యువజన శాఖతో పాటు- మరికొన్ని శాఖలు సీఎం వద్దనే ఉన్నాయి. కాగా గడ్డం వివేక్‌కు కార్మిక, మైనింగ్, క్రీడల శాఖ, అడ్లూరి లక్ష్మణ్ కుమార్‌కు ఎస్సీ, ఎస్టీ సంక్షేమం, వాకిటి శ్రీహరికి పశుసంవర్ధక, యువజన, న్యాయ లేదా మత్స్య శాఖ కేటాయించే అవకాశం ఉన్నట్లు- కాంగ్రెస్ సీనియర్ నేతల్లో చర్చ జరుగుతోంది. సీఎం రేవంత్ రెడ్డి తొలిదశ మంత్రివర్గ కూర్పు సమయంలో శాఖల కేటాయింపుపై హైకమాండ్ అభిప్రాయాన్ని పరిగణనలోకి తీసుకున్నట్లు పార్టీ వర్గాలు వెల్లడించాయి. తెలంగాణ మంత్రివర్గ విస్తరణ పూర్తయిన నేపథ్యంలో శాఖల కేటాయింపుపై చర్చ ఊపందుకుంది. దీనిపై అధిష్ఠానంతో చర్చించేందుకు సీఎం రేవంత్‌రెడ్డి దిల్లీ చేరుకోనున్నారు. మంత్రుల శాఖల పునర్ వ్యవస్థీకరణపై అధిష్ఠానంతో చర్చించనున్నారు. మంత్రుల శాఖల్లో పెద్ద మొత్తంలో మార్పులు, చేర్పులు జరగనున్నట్లు పార్టీలో చర్చ జరుగుతోంది. ఆర్థిక, పౌర సరఫరాలశాఖ మంత్రుల మార్పుపై ఏఐసీసీ అధిష్ఠానంతో సీఎం చర్చించనున్నట్లు- తెలుస్తోంది. మున్సిపల్, విద్యాశాఖ, ఇతర శాఖల కేటాయింపుల పైనా చర్చించే అవకాశముంది. ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కకు కీలకమైన హోంశాఖ ఇచ్చే అవకాశం ఉన్నట్లు పార్టీ వర్గాల్లో చర్చ జరుగుతోంది. శ్రీధర్‌బాబుకు ఐటీతోపాటు ఇతర శాఖలు కేటాయించే అవకాశముంది. ఇదిలావుంటే ఏడాదిన్నర తరవాత విస్తరణతో కొందరు అలకబూనారు. వారిని కాంగ్రెస్ ఇన్‌ఛార్జ్ మీనాక్షి నటరజాన్ బుజ్జగించారు. రాష్ట్రంలో పది ఉమ్మడి జిల్లాలకు మంత్రివర్గంలో స్థానం లేకుండా పోయిందని ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి వాపోయారు. ఇప్పటివరకు స్థానం దక్కని ప్రతి జిల్లాకు మంత్రి పదవి ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఇచ్చిన జిల్లాలకే రెండు, మూడు మంత్రి పదవులు ఇవ్వడం ఏమిటని ప్రశ్నించారు. రాష్ట్రానికే గుండెకాయలాంటి హైదరాబాద్, రంగారెడ్డి జిల్లాలను విస్మరించొద్దని, రాష్ట్ర జనాభాలో ఈ రెండు జిల్లాల్లోనే 47శాతం ఉన్నారని గుర్తుచేశారు. మంత్రిపదవి విషయంలో అధిష్ఠానం తన మొర వినలేదని ఆవేదన వ్యక్తంచేశారు. మంత్రివర్గ విస్తరణ అనంతరం పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్‌గౌడ్, మంత్రి పొన్నం ప్రభాకర్ ఆదివారం మల్‌రెడ్డి నివాసానికి వచ్చి మంత్రి పదవి విషయంలో బుజ్జగించారు. మల్‌రెడ్డి మీడియాతో మాట్లాడుతూ కార్యకర్తల డిమాండ్ మేరకే తాను మంత్రి పదవి అడుగుతున్నట్టు చెప్పా రు. కార్యకర్తలు లేకుండా తాము పనిచేయలేమని, పార్టీ కష్టాల్లో ఉన్నప్పుడు కాపాడింది తామేనని చెప్పారు. పార్టీ లైన్‌లోనే ఉండి పనిచేస్తానని తెలిపారు. అధిష్ఠానం పొరపాటు చేయవద్దని కోరినట్టు చెప్పారు. పార్టీలో కొత్తగా వచ్చినవారికి పదవులిస్తే ఎన్నో ఏళ్లుగా పార్టీని నమ్ముకుని పనిచేస్తున్న కార్యకర్తలు బాధపడుతున్నారని తెలిపారు. అధిష్ఠానానికి తన గోడును చెప్పేందుకు అవకాశమివ్వాలని టీపీసీసీ అధ్యక్షుడిని కోరినట్టు తెలిపారు. మంత్రి పదవి విషయం లో రాహుల్‌గాంధీ ఏ నిర్ణయం తీసుకున్నా సమ్మతిస్తామని, పార్టీకి నష్టం జరుగుతున్నదని అధిష్ఠానం దృష్టికి తీసుకొచ్చినా దిద్దుబాటు చర్యలు తీసుకోవటం లేదని వాపోయారు.

## నిబంధనల మేరకే కాళేశ్వరం నిర్మాణం

(మొదటి పేజీ తరువాయి)

చెప్పారని హరీష్ రావు తెలిపారు. మాజీ మంత్రి హరీష్‌రావు కాళేశ్వరం కమిషన్ విచారణ ముగిసింది. కమిషన్ నోటీసులు ఇచ్చిన నేపథ్యంలో సోమవారం హరీష్‌రావు విచారణకు హాజరయ్యారు. ఈ సందర్భంగా పలు అంశాలపై కమిషన్.. హరీష్ రావును ప్రశ్నించింది. సుమారు 45 నిమిషాల పాటు హరీష్‌రావు విచారణ కొనసాగింది. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. కమిషన్‌కు అన్ని ఆధారాలు సమర్పించానని తెలిపారు. మిషన్ చైర్మన్ పీసీ ఘోష్ అడిగిన అన్ని ప్రశ్నలకు హరీశ్‌రావు సమాధానం ఇచ్చారు. మొత్తం 20 ప్రశ్నలు అడగ్గా.. ప్రతి ప్రశ్నకు హరీశ్‌రావు ఆధారాలు సమర్పిస్తూ సమాధానం ఇచ్చారు. ప్రధానంగా కాళేశ్వరం కార్పొరేషన్, డిజైన్ల మార్పుపై కమిషన్ హరీశ్‌రావును ప్రశ్నించింది. బ్యారేజీలలో నీళ్లను నింపడం, డిజైన్లు తయారీపై కమిషన్ ప్రశ్నించింది. మహారాష్ట్ర ఒప్పుకోలేదు కాబట్టే మేడిగడ్డ నిర్మాణం జరిగిందని హరీశ్‌రావు తెలిపారు. కమిషన్ ముందు కాళేశ్వరం ప్రాజెక్టు డిజైన్‌ను హరీశ్‌రావు చూపించారు. కమిషన్ ముందు జీవోలు, డాక్యుమెంట్ ఆధారంగా సమాధానాలు చెప్పిన హరీష్ రావు. ఇరిగేషన్ మంత్రిగా ఎన్ని రోజులు పనిచేశానని హరీశ్‌రావును కమిషన్ ప్రశ్నించింది. జీవో 115 మంత్రుల సబ్ కమిటీ ఎందుకు ఏర్పాటు చేశారు? మంత్రుల సబ్ కమిటీ- ఏ అంశాలపై స్టడీ చేసింది? అని అడగ్గా రైతులకు ఎక్కువ సంఖ్యలో నీళ్ల అందించడానికి అప్పటి ప్రభుత్వం సబ్ కమిటీ ఏర్పాటు చేసిందని హరీష్ రావు తెలిపారు..సబ్ కమిటీలో తుమ్మల నాగేశ్వరరావు ఈటల రాజేందర్ హరీష్ రావు ఉన్నారు.సీడబ్ల్యూసీ, రిటైర్డ్ ఇంజనీర్ల సూచనల మేరకు మేడిగడ్డ నిర్మాణం జరిగింది. మహారాష్ట్ర ఒప్పుకోలేదు కాబట్టి... తుమ్మిడిహట్టి వద్ద నుంచి మేడిగడ్డకు మార్చాం. 16 లక్షల కంటే ఎక్కువ ఆయకట్టుకు నీళ్లు ఇవ్వాలంటే... రిజర్వాయర్ల సంఖ్య పెంచాలని,సీడబ్ల్యూసీ సూచనల మేరకే బ్యారేజీలు, రిజర్వాయర్ల సంఖ్య పెంచాం. మేడిగడ్డ నిర్మాణం ఒక్కరి నిర్ణయం కాదు.. మేడిగడ్డ నిర్మాణానికి ముందు మంత్రులు అధికారులు అనేక సార్లు భేటీ- అయ్యారు. వ్యాప్కాన్స్ సంస్థ నివేదికల ఆధారంగా మేడిగడ్డ అన్నారం సుందిళ్ల బ్యారేజీలు నిర్మించాం. మేడిగడ్డ నిర్మించాలని రిటైర్డ్ ఇంజనీర్లు సైతం రిపోర్టులు ఇచ్చారని వివరించారు. కాళేశ్వరం ప్రాజెక్టు రీ డిజైన్, కార్పొరేషన్ ఏర్పాటు- కేబినెట్ అనుమతులపై హరీష్‌రావును కమిషన్ ప్రశ్నించింది.కాళేశ్వరం కమిషన్ అడిగిన ప్రశ్నలకు సమాధానం చెప్పానని, నోటి మాటలే కాదు.. ఆధారాలు కూడా సమర్పించానని చెప్పారు. కమిషన్ ఎదుట హాజరై రాజకీయాలు మాట్లాడటం సరికాదని ఆయన అన్నారు. ప్రాణహిత చేవెళ్ల ప్రాజెక్ట్‌ను 7 ప్యాకేజీలుగా విభజించి.. గతంలో పనులు చేశారని, తమ్మిడిహట్టి నుంచి మేడిగడ్డకు ఎందుకు మార్చారని ప్రశ్నించారని, మహారాష్ట్రతో జరిపిన చర్చల మినిట్స్‌ను కూడా కమిషన్‌కు అందించానని హరీష్‌రావు తెలిపారు. తమ్మిడిహట్టి దగ్గర ప్రాజెక్ట్ నిర్మాణానికి.. అప్పటి మహారాష్ట్ర ప్రభుత్వం ఒప్పుకోలేదని. తెలంగాణ, మహారాష్ట్ర మధ్య 5, 6 సమావేశాలు జరిగాయని, ఎంత నష్టపరిహారమైనా ఇస్తామని స్పష్టంగా చెప్పినట్లు- చెప్పానన్నారు. కేసీఆర్ స్వయంగా ముంబై వెళ్లి అడిగినా ఆ ప్రభుత్వం ఒప్పుకోలేదని చెప్పినట్లు హరీష్‌రావు తెలిపారు. ప్రాజెక్టుకు రుణ సేకరణ కోసమే కాళేశ్వరం కార్పొరేషన్ ఏర్పాటు చేశామని, మంత్రి వర్గ ఆమోదం, ప్రభుత్వ గ్యారెంటీతోనే కార్పొరేషన్ ఏర్పాటు జరిగిందని కమిషన్‌కు వివరించారు. కేంద సంస్థలు, బ్యాంకుల నుంచే రుణాలు తీసుకున్నట్లు తెలిపారు. కార్పొరేషన్ నుంచి కాకుండా బడ్జెట్ నుంచి నిధులు ఎందుకు కేటాయించారని పీసీ ఘోష్ ప్రశ్నించారు. జలాశయాల నుంచి ఎత్తిపోసిన నీటి వివరాలను అడిగారు. ఆనకట్టల్లో నీరు నిల్వ చేయాలని ఎవరు ఆదేశించారని ప్రశ్నించగా.. ప్రాజెక్టుల్లో నీటి నిల్వ ఇంజినీర్లు చూసుకునే అంశమని చెప్పారు. ప్రభుత్వం నుంచి ఎలాంటి ఆదేశాలు ఇవ్వలేదని హరీశ్‌రావు వివరించారు. కమిషన్ అడిగిన అన్ని ప్రశ్నలకు సమాధానమిచ్చాను. అన్ని ఆధారాలు సమర్పించా. తమ్మిడిహట్టి నుంచి మేడిగడ్డకు ఎందుకు మార్చారని చాలా సేపు ప్రశ్నించారు. తమ్మిడిహట్టి వద్దే కట్టడానికి అన్ని ప్రయత్నాలు చేశామని చెప్పాను. దీనిపై అనాడే అప్పటి మహారాష్ట్ర కాంగ్రెస్ మంత్రిని కోరాం. మీకు మీరుగా నిర్ణయించుకొని పనులు ప్రారంభిస్తే ఖర్చు వృథాగా మారే అవకాశం ఉందని చెప్పారు. తెలంగాణ, మహారాష్ట్ర మధ్య ఐదారు సమావేశాలు జరిగాయి. కేసీఆరే స్వయంగా మహారాష్ట్ర వెళ్లి.. సీఎం ఫడణవీస్‌కు చెప్పే ప్రయత్నం చేశారు. మహారాష్ట్రలో కాంగ్రెస్ పోయి.. భాజపా ప్రభుత్వం వస్తే.. మళ్లీ సంప్రదించాం. తమ్మిడిహట్టి వద్ద అనుమతించాలని.. ఎంత నష్టపరిహారమైనా ఇస్తామని స్పష్టంగా చెప్పాం. ఏడేళ్లు కాంగ్రెస్ ప్రభుత్వం ఒప్పుకోనప్పుడు మేమెలా ఒప్పుకుంటామని మహారాష్ట్ర సీఎం చెప్పారు. ఏడేళ్లు మహారాష్ట్ర, దిల్లీ, తెలంగాణలో కాంగ్రెస్ ఉన్నా తమ్మిడి హట్టి వద్ద బ్యారేజ్ ఒప్పించడంతో తీవ్రంగా విఫలమ య్యారు. ఈ సమయంలోనే తమ్మిడిహట్టి వద్ద నీళ్లు లేవని సెంట్రల్ వాటర్ కమిషన్ రెండు లేఖలు రాసింది. నీటి లభ్యత తక్కువ ఉందని.. ప్రత్యామ్నాయం చూసుకోవాలని లేఖలో పేర్కొంది. అందుకే ప్రాజెక్టు రీ డిజైన్ చేయాల్సి వచ్చింది. సీడబ్ల్యూసీ నుంచి వచ్చిన మూడు లేఖలు కమిషన్‌కు ఇచ్చాం అని హరీశ్‌రావు అన్నారు.

## ప్రభాకర్ రావు స్టేట్‌మెంట్ బయటపెట్టాలి

(మొదటి పేజీ తరువాయి)

చేశారు. సిట్ విచారణలో మాజీ చీఫ్ ప్రభాకర్ రావు ఇచ్చిన స్టేట్‌మెంట్‌ను బహిరంగ పర్చాలని బండి సంజయ్ తెలంగాణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఫోన్ ట్యాపింగ్ కేసులో నిందితుడిగా ఉన్న ఎస్ఐబీ మాజీ చీఫ్ ప్రభాకర్‌రావు పథకం మేరకే లొంగి పోయారని కేంద్ర మంత్రి బండి సంజయ్ వ్యాఖ్యానించారు. సిట్ విచారణలో ఆయన ఇచ్చిన వాంగ్మూలాన్ని బహిర్గతం చేయాలని డిమాండ్ చేశారు. ప్రభాకర్‌రావుకు కేసీఆర్ కుటుంబంతో అమెరికాలో కౌన్సిలింగ్ పూర్తయిందని అందుకే ఆయన లొంగిపోయారని చెప్పారు. కాంగ్రెస్, భాజపా, భారాస నేతల ఫోన్లు ట్యాప్ చేశారని విమర్శించారు. జడ్జిల ఫోన్లు కూడా ట్యాప్ చేసిన ఘనుడు ప్రభాకర్‌రావు అన్నారు. ఎవరి ఆదేశాలతో ఫోన్ ట్యాపింగ్ చేశారో ప్రజలకు తెలియాలి. ఫోన్ ట్యాప్ చేసి ఏం చేశారు? ఆడియోలు ఎవరికి పంపారు? ట్యాపింగ్ ఆడియోలను అడ్డుపెట్టుకొని ఎవరిని బెదిరించారు అన్న విషయాలు బయటకు రావాలని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజలకు విశ్వాసం సన్నగిల్లుతోంది. కాంగ్రెస్ వచ్చాక ఒక్క అవినీతి కేసు విచారణ ముందుకు సాగలేదు. ప్రభాకర్‌రావు, సూత్రధారులను దోషులుగా తేల్చాల్సిందేనని బండి డిమాండ్ చేశారు.ఇప్పుడు సుప్రీం ఆదేశాలతో హైదరాబాద్ వచ్చి సిట్ విచారణకు హాజరయ్యారు. ప్రభాకర్‌రావు ఆదేశాల మేరకే తాను సమాచారాన్ని ధ్వంసం చేశానని ప్రణీత్‌రావు వెల్లడించిన సంగతి తెలిసిందే. కాగా, 2018 నుంచే తెలంగాణలో అక్రమ ట్యాపింగ్ దందా మొదలైనట్లు పోలీసులు గుర్తించారు. కాగా, మాజీ ఐపీఎస్, మాజీ ఇంటెలిజెన్స్ చీఫ్ ప్రభాకర్‌రావు బంధువే ప్రణీత్ రావు. ప్రణీత్ కెరీర్‌లో అడుగడుగునా ప్రభాకర్ రావు అండగా ఉన్నట్లు- తెలుస్తోంది. ప్రభాకర్ రావు నల్గొండ ఎస్పీగా ఉన్నప్పుడే ప్రణీత్ ప్రొబేషన్ క్లియరెన్స్ అయ్యింది. అలాగే.. ప్రభాకర్ రావు ఎస్ఐబీ చీఫ్ కాగానే.. ప్రణీత్‌కు ఎస్ఐబీలో పోస్టింగ్ లభించింది. ఎస్ఐబీలో ఉన్న ఇతర ఇన్‌స్పెక్టర్లను కాదని ప్రణీత్‌ను వెనకేసుకొచ్చాని ప్రభాకర్‌పై ఆరోపణలు కూడా ఉన్నాయి. నిబంధనలకు విరుద్ధంగా ప్రణీత్‌కు డీఎస్పీగా ప్రమోషన్ ఇప్పించారని కూడా విమర్శలు వచ్చాయి.

## కొత్తగా వెయ్యి అంగన్‌వాడీల నిర్మాణం

(మొదటి పేజీ తరువాయి)

నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ... 'కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేసే లక్షంతో కలెక్టర్లు పనిచేయాలి. తెలంగాణ రైజింగ్ 2047 సాకారం కావాలంటే మహిళా సంఘాలను బలోపేతం చేయాలి. మహిళా సంఘాలచే సోలార్, పెట్రోల్ బంకులు ఏర్పాటు- చేయించేలా కలెక్టర్లు కృషి చేయాలి. అక్టోబర్ 2న సోలర్ ఎ÷-లాంట్లు- ప్రారంభించే లక్ష్యంతో కలెక్టర్లు ప్రత్యేక దృష్టి సారించాలి. ఇప్పటికే జిల్లాల వారిగా సోలార్ ఇనస్టాలేషన్ కంపెనీలతో ఒప్పందాలు జరిగాయి. వారితో సమన్వయం చేసుకుని సోలార్ ఎ÷-లాంట్ల పనులు ప్రారంభించాలని అన్నారు. '22 జిల్లాల్లో ఇందిరా మహిళా శక్తి భవనాల నిర్మాణ పనులను నవంబర్ లోపు పూర్తి చేయాలి. ప్రభుత్వ పాఠశాలలు, అంగన్వాడీ కేంద్రాలకు పేద పిల్లలు వస్తారు. అంగన్వాడీలు, ప్రభుత్వ బడులు బాగుంటేనే తెలంగాణ బాగుంటు-ంది. పాఠశాల తెరిచే రోజు విద్యార్థులందరికి యునిఫామ్‌లను పంపిణి చేస్తాం. గతంలో స్కూల్లు స్టార్ట్ అయిన ఆరు నెలల తర్వాత యునిఫామ్‌లు అందేవి. అంగన్వాడీలు ఈనెల 11న తెరుచుకోనున్నాయి. అంగన్వాడీల్లో చిన్నారులు చేరేలా చర్యలు చేపట్టండి. ప్రైవేటు-, ప్లే స్కూల్లకు దీటు-గా అంగన్వాడీలను తీర్చిదిద్దండి. శిథిలావస్తలో ఉన్న అంగన్వాడీ కేంద్రాలను సమీపంలోని ఖాళీ ప్రభుత్వ భవనాల్లోకి మార్చండి. కొత్తగా వేయి అంగన్వాడీ భవనాలు నిర్మించబోతున్నాం, వాటికి కావాల్సిన స్థలాలను సేకరించండి' అని మంత్రి కలెక్టర్లకు సూచించారు. అత్యంత పేదరికంలో ఉన్నవాళ్లు, మారుమూల ప్రాంత మహిళలు, ఎస్టీ మహిళలు ఇంకా స్వయం సహాయక సంఘాల (ఎస్‌హెచ్‌జీ)ల్లో తక్కువగా ఉన్నారు. ప్రైవేటు- వడ్డీ వ్యాపారుల చేతిలో పేదల మహిళలు ఇబ్బందులు పడుతున్నారు. అందుకే అర్హులైన ప్రతి మహిళా ఎస్‌హెచ్‌జీలో ఉండేలా కలెక్టర్లు చర్యలు తీసుకోవాలి.

## గౌడ్‌ల సంక్షేమం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం కృషి

(మొదటి పేజీ తరువాయి)

లక్ష్మీ నారాయణ కలిశారు. ప్రభుత్వం గౌడ్‌ల సంక్షేమం కోసం పని చేస్తుంది. కమ్యూనిటీ- హాల్ నిర్మాణం కోసం మంత్రుల వద్ద మాట తీసుకున్నా. కమ్యూనిటీ- హాల్ నిర్మాణం కోసం కాంట్రిబ్యూషన్ ఎక్కువ తీసుకుంటే ప్రేమ ఎక్కువగా ఉంటు-ంది. 6 కోట్లతో తెలంగాణలో రెండవ స్థానంలో నేను నిర్మించిన గౌడ భవన్ ఉంటుంది. వేములవాడలో 45 రూమ్‌లతో సత్రం కడుతున్నాం. కుల వృత్తి పరంగా చేసేవాళ్లు చేయండి కానీ.. పిల్లలకు చదువే ప్రధానంగా ఉండేలా చదివించాలి' అని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశిస్తే 40 లక్షల తాటి మొక్కలు సిద్ధంగా ఉన్నాయి. రాహుల్ గాంధీ ఆదేశాల మేరకు తెలంగాణ ప్రభుత్వం కులగణన చేసింది. కులగణన జరిగే సమయంలో ఎందుకు అని అందరూ ప్రశ్నించారు. నిన్న జరిగిన మంత్రివర్గ విస్తరణలో కూడా ప్రభుత్వం అన్ని కులాలకు అవకాశం ఇచ్చింది. గీత కార్మిక బిడ్డగా నేను మంత్రిగా పని చేస్తున్నా. రాబోయే కాలంలో అందరూ ఉన్నత స్థానంలో కొనసాగేలా కష్టపడండి. ముగ్గురు మంత్రుల కోసం, ఎంపీ కోసం పని చేయండి' అని మంత్రి పొన్నం ప్రభాకర్ చెప్పుకొచ్చారు. భగవంతుడు ఏదో కులంలో మన పుట్టు-కకు అవకాశం ఇచ్చాడని, తాను గౌడ కులంలో జన్మించానని, అందుకు ఎంతో గర్విస్తున్నాను అని పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ తెలిపారు. మనం పుట్టిన కులాన్ని గౌరవించాలి కానీ.. ఇతర కులాలను తక్కువ చేయకూడదన్నారు. కుల వ్యవస్థ, కుల వృత్తులు లేనిదే దేశం లేదు అని.. కుల వృత్తులు అంతరించిపోకుండా ప్రభుత్వాలు పని చేయాలన్నారు. గౌడ వృత్తిని గొప్ప వృత్తిగా చెప్పుకోవాలని, ప్రతిరోజు గౌడ్‌లు తాటి చెట్టు- ఎక్కి దిగడం అంత ఆషామాషీ కాదు అని పేర్కొన్నారు. వెనుకబడ్డ తరగతుల వారికి సమన్యాయం చేయాలనేది కాంగ్రెస్ పార్టీ ఆకాంక్ష అని మహేష్ కుమార్ గౌడ్ చెప్పారు. మనం పుట్టిన కులాన్ని గౌరవించాలి కానీ.. ఇతర కులాలను తక్కువ చేయకూడదు. హైదరాబాద్‌లో కొన్ని ఫంక్షన్ హాల్స్, అందులో అయ్యే ఖర్చులు చూస్తే.. పేదవాడి జీవితం మొత్తం నడుస్తుందని అనిపిస్తుంది. హిమాయత్ నగర్ గౌడ సంఘం కమ్యూనిటీ- హాల్ నిర్మించారు. నిజాంబాద్‌లో రెండున్నర ఎకరాల్లో కడుతున్నారు. కాంగ్రెస్ పార్టీ అందరికీ సముచిత స్థానం ఇస్తుంది. కుల వ్యవస్థ లేనిదే దేశం లేదు, కుల వృత్తులు లేనిదే కూడా దేశం లేదు. అందుకే కుల వృత్తులు అంతరించిపోకుండా ప్రభుత్వాలు పని చేయాలి. గౌడ వృత్తి గొప్ప వృత్తిగా చెప్పుకోవాలి. ప్రతిరోజు గౌడ్‌లు తాటి చెట్టు- ఎక్కి దిగడం అంత ఆషామాషీ కాదు. ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీకి కంచుకోట. గత ప్రభుత్వం 10 ఏళ్లు అధికారంలో ఉండి ఒక్క ఇల్లు కూడా ఇవ్వలేదు. వెనుకబడ్డ తరగతుల వారికి సమన్యాయం చేయాలనేది కాంగ్రెస్ పార్టీ ఆకాంక్ష. వచ్చే సంవత్సరం నాటికి కమ్యూనిటీ- హాల్ పూర్తి చేసుకునే బాధ్యత డిప్యూటీ- సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డిలదే. కులాలను, మతాలను ఇష్టపడితే తప్పులేదు.. ఇతర కులాలను, మతాలను కించపరచడం తప్పు' అని మహేష్ కుమార్ గౌడ్ అన్నారు. కాంగ్రెస్ పార్టీ మనకి దేవాలయం వంటిది. కాంగ్రెస్ అధికారంలోకి రావడం ఖమ్మం జిల్లా ఎంతో తోడ్పాటు- అందించింది. నైపుణ్యం, చైతన్యం ఖమ్మం జిల్లాలో ఉంది. అధికారంలోకి వచ్చి 18 మాసాలు గడించింది. లక్ష 78 వేల కోట్ల విదేశీ నిధుల తెచ్చాం. పదేళ్ల పాటు- రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి నెట్టారు. అప్పుల ఊబిలోకి నెట్టి బీఆర్ఎస్ పలాయనం బాట పట్టింది. ఈ నెలలో కార్పొరేషన్, డైరెక్టర్లను భర్తీ చేస్తాం. గుజరాత్ తరహాలో పార్టీ పదవుల ఎంపిక వుంటు-ంది. కార్యకర్తలను నమ్ముకున్న పార్టీ కాంగ్రెస్. క్రింది స్థాయి కార్యకర్తలకు న్యాయం జరుగుతుంది. మీ శ్రమ వల్లనే అధికారంలోకి వచ్చాం' అని పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ అన్నారు.





# రక్తదానం చేసిన నగర పౌరులు..!

**- అభినందించిన జిల్లా అడిషనల్ కలెక్టర్ అరుణశ్రీ**

**అక్షరవేదం/గోదావరిఖని: జూన్ 09:** వంద రోజుల ప్రణాళికలో భాగంగా సోమవారం రామగుండం నగర పాలక సంస్థ ఆద్వర్యంలో రక్తదాన శిబిరం నిర్వహించారు. రామగుండం నగర పాలక సంస్థ కార్యాలయంలో 30మంది రక్తదానం చేశారు. రక్త దానం చేసిన వారిలో డిప్యూటీ కమిషనర్ నాయిని వెంకట స్వామి, సూపరింటెండెంట్ పబ్బాల శ్రీనివాస్, రెవెన్యూ ఇన్స్పెక్టర్ శంకర్ రావు తో పాటు మున్సిపల్ సిబ్బంది చంద్రారెడ్డి, శంకర్, స్వామి, సాయిరాం, రాజ్ కుమార్, రవితేజ, శ్రీ పాల్ , కిరణ్ , యుగాంత్ , శ్రావణ్ , మధుతో పాటు కాంట్రాక్టర్లు గంగరాజు, తేజ, మెరుగు రాజేష్ , పాత్రికేయులు వాసు ఉన్నారు. రక్తదానం చేసిన వారిని అదనపు జిల్లా కలెక్టర్ అరుణ శ్రీ అభినందించడం తో పాటు ప్రశంశా పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో నగర పాలక సంస్థ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రామన్, ఆసుపత్రి అసిస్టెంట్ ప్రొఫెసర్ లు అమూల్, స్వాతి, స్టాఫ్ నర్స్ సాయి వర్షిణి, లాబ్ టెక్నీషియన్ రాజు తదితరులు పాల్గోన్నారు.

# పంచాయతీ కార్యదర్శుల సమస్యలను పరీక్షించాలి



**అక్షర వేదం/జైపూర్ జూన్ 9:** తెలంగాణ పంచాయతీ కార్యదర్శుల జేఏసీ పిలుపు మేరకు పంచాయతీ కార్యదర్శుల యొక్క దీర్ఘకాలిక పెండింగ్ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ జైపూర్ మండలంలోని అన్ని గ్రామ పంచాయతీల పంచాయతి కార్యదర్శులు ఈరోజు తేది:-09.06.2025 రోజున మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో గౌరవ మండల పరిషత్ అభివృద్ధి అధికారి శ్రీ జి.సత్యనారాయణ రేప్రేసెంటేషన్ ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా ఎంపిడిఓ ఇట్టి లేఖను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని తెలపడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో జైపూర్ ఎంపిఓ శ్రీపతి బాపు రావు, పంచాయతి కార్యదర్శులు సుమన్, సురేష్, సత్యనారాయణ, ఉదయ్ కుమార్, శ్రీనివాస్, ప్రశాంత్, సాయి కిరణ్, రమాదేవి, తిరుమల, సుప్రియ, జూనియర్ అసిస్టెంట్ మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

# రాజీవ్ యువ వికాస పథకం ఎలాంటి షరతులు లేకుండా ఇవ్వాలి





**అక్షర వేదం/మంచిర్యాల జూన్ 9:** మంచిర్యాల్ జిల్లా కేంద్రంలో అర్హులకు మాత్రమే రాజీవ్ యువ వికాసం పథకం వెంటనే అందించాలని మంచిర్యాల జిల్లా బిజెపి అధ్యక్షుడు నగునూరి వెంకటేశ్వర్ గౌడ్ జిల్లా కలెక్టర్ కు సోమవారం వినతిపత్రం అందజేశారు. ఆయన మాట్లాడుతూ రాజీవ్ యువ వికాసం కోసం దరఖాస్తు చేసుకున్న అర్హులకు సివిల్ స్కోర్, ఎలాంటి షరతులు లేకుండా పథకాన్ని వెంటనే అందించాలన్నారు. అర్హులు కానీ ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులను జాబితా నుంచి తొలగించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేయడం జరిగింది

# జిల్లా టియుసిఐ అధ్యక్షులుగా తోకల రమేష్ ఎన్నిక..!



**అక్షరవేదం/గోదావరిఖని: జూన్ 09:** గోదావరిఖనిలో జరిగిన ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా (టియుసిఐ) పెద్దపెల్లి జిల్లా ప్రథమ మహాసభలో అధ్యక్షులుగా తోకల రమేష్, కార్యదర్శిగా ఈసంపల్లి రాజేందర్, గౌరవ అధ్యక్షులుగా గుజ్జుల సత్యనారాయణ రెడ్డి ఎన్నికయ్యారని సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉపాధ్యక్షులుగా గూడూరి వైకుంఠం, మార్త రాములు, గొల్లపల్లి చంద్రయ్య సహాయ కార్యదర్శిగా ఆడెపు శంకర్, పుల్లూరి నాగభూషణం, తూళ్ల శంకర్, కోశాధికారిగా ఇనుగాల రాజేశ్వర్, ఆర్గనైజింగ్ కార్యదర్శిగా బుషిపాక దేవయ్య, మాటేటి పోషం, కలువల రాయమల్లు, కార్యవర్గ సభ్యులుగా మాట్ల సమ్మయ్య, పులిపాక రాజేందర్, చిలుక రాజు, జి నరేష్ లతో మొత్తం 17 మందితో జిల్లా నూతన కార్యవర్గాన్ని ఎన్నికొవడం జరిగిందన్నారు. తోకల రమేష్ మాట్లాడుతూ, మోడీ ప్రభుత్వం కగార్ ఆపరేషన్ ను తక్షణమే నిలిపివేయాలన్నారు. స్కీం వర్కర్ లందరికీ కనీస వేతనాలు చట్టప్రకారం హక్కులు అమలు చేయాలి. రాష్ట్ర ప్రభుత్వం గెజిట్ చేయకుండా నిలిపివేసిన జీవోలను వెంటనే గెజిట్ చేయాలని. పెద్దపెల్లి జిల్లా పరిధి కార్మికులందరినీ బి గ్రేడ్ పరిధిలోకి చేర్చి బి గ్రేడ్ వేతనాలను అమలు చేయాలి. నాలుగు లేబర్ కోడ్లను తక్షణమే నిలిపివేయాలన్నారు. పని గంటల పెంపు, అధిక పని భారాన్ని వెంటనే నిలిపివేయాలని మహాసభలో తీర్మానం చేశామని అన్నారు. జూన్ 20, 21 తేదీలలో నిజామాబాద్ జిల్లా కేంద్రంలో జరుగు ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా తెలంగాణ రాష్ట్ర ప్రథమ మహాసభలను జయప్రదం చేయాలని పెద్దపెల్లి జిల్లా మహాసభ కార్మిక వర్గానికి పిలుపునిచ్చారు.

# దళితుల పొలాలకు వెళ్లే నక్ష బాటను కబ్జా నుండి తొలగించి దారి ఏర్పాటు చేసి హద్దు ఏర్పరచాలి

**● జిల్లా అదనపు కలెక్టర్,లక్ష్మి నారాయణకి వినతి పత్రం అందజేత**



**అక్షర వేదం/జోగులంబ గద్వాల జూన్ 09:** మాచర్ల ప్రకాష్ ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం జిల్లా అధ్యక్షులు జిల్లా,ఎస్సి,ఎస్టీ విజిలెన్స్, మానిటరింగ్ కమిటీ సభ్యులు జోగులాంబ గద్వాల జిల్లా,మల్దకల్ మండలం,కుర్తి రావులచెరువు గ్రామానికి చెందిన 10,మంది నిరుపేద దళిత రైతులు కుర్తి రావుల చెరువు గ్రామ శివారుకు సంబంధించి,పొలాలకు వెళ్లడానికి,గ్రామ పొలాల నుండి మల్దకల్ వరకు నక్ష బండ్ల బాట ఉన్నది,కానీ మా గ్రామానికి చెందిన రామకృష్ణ గౌడ్,అనే ఒక భూస్వామి మా పొలాలకు వెళ్లే బండ్ల బాటను అక్రమంగా కబ్జా చేసుకుని మమ్ములను కులం, పేరుతో దూషిస్తూ,కుల వివక్ష చూపుతూ,బూతులు మాట్లాడుతూ బెదిరింపులకు పాల్పడుతూ మమ్ములను తీవ్ర భయభ్రాంతులకు గురి చేస్తున్నాడు. నక్ష బాట కబ్జా చేసుకున్నాడు ఎవడికి చెప్పుకుంటారో చెప్పుకొండి అని ఇబ్బంది పెడుతున్నాడు. మాకు తహసిల్దార్ కార్యాలయం నుండి మండల సర్వేయర్ నిర్ధారణ చేసి ఒక నక్ష,బాట ఉందని ధ్రువీకరణ పత్రం కూడా మాకు ఇవ్వడం జరిగింది.కానీ రామకృష్ణ గౌడ్ కావాలనే మేము దళితులమని వీరు ఏమి చేస్తారులే అని ఉద్దేశ పూర్వకంగా ఇబ్బందులకు గురి చేస్తున్నాడు.మేము తక్కువ అనే ఒక ఆలోచన తోటి వివక్ష చూపిస్తూ మమ్మల్ని ఇబ్బందులకు గురి చేస్తున్నాడు.కావున రామకృష్ణ గౌడ్ పై చట్టపరమైన చర్యలు తీసుకొని మా పొలాలకు వెళ్లడానికి నక్ష బాట దారి సమస్యను పరిష్కరించాలని జిల్లా అదనపు కలెక్టర్ లక్ష్మి నారాయణ,కి వినతి పత్రం అందజేశారు.ఈ కార్యక్రమంలో అమృత్,యేసేపు,దావీదు సామెల్,సుధాకర్,బొజ్జన్న,ఏసేపు,బాబు జైపాల్,తిమ్మన్న,పెద్ద తిమోతి ఆనందం,తదితరులు పాల్గొన్నారు.

# క్వాలిటీ సర్టిఫికెట్ ప్రారంభించిన ఆశీర్వాద్ ఆటా...

**● బ్రాండ్ అంబాసిడర్‌గా ప్రముఖ సినీనటి స్నేహ నియామకం**




**నిజామాబాద్, జూన్ 09 (కానుక న్యూస్) :** భారత దేశపు ప్రముఖ గోధుమ పిండి బ్రాండ్ గా పేరుగాంచిన ఆశీర్వాద్ ఆటా దక్షిణ భారతదేశంలో తమిళనాడు, కర్ణాటక, కేరళ, ఆంధ్రప్రదేశ్ లలో 'క్వాలిటీ సర్టిఫికెట్' ప్రారంభంతో నాణ్యత హామీని పునర్నిర్వచిస్తోందని ఐటీసీ ఫుడ్స్ స్టేపుల్స్, అడ్జసెన్సీస్ అధికారి అనుజ్ కుమార్ రుస్తగి చెప్పారు. నాణ్యత హామీ? పేరుతో నూతన టీవీసీను విడుదల చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆశీర్వాద్ తమ దీర్ఘకాల సంబంధంతో ప్రసిద్ధి చెందిన నటీమణి స్నేహాను తమ బ్రాండ్ అంబాసిడర్ గా పునః పరిచయం చేసిందన్నారు. దక్షిణ భారతదేశం అంతటా చాలా కుటుంబాల్లో సర్వ సాధారణంగా ఉపయోగించే పదార్థం ఆటా కాబట్టి, తమ కుటుంబం కోసం ఉత్తమమైన ఉత్పత్తిని ప్రజలు ఎంపిక చేయడాన్ని నిర్ధారించడానికి సేకరణ నుండి ప్యాకేజింగ్ వరకు వివిధ నాణ్యతా ప్రమాణాలను నెరవేర్చే సరైన ఉత్పత్తిని ఎంచుకోవడం తప్పనిసరి అన్నారు. ఆశీర్వాద్ ఎల్లప్పుడూ తమ వినియోగ దారులకు రాజీలేని నాణ్యతను అందిస్తుందని, కానీ వినియోగదారులకు చాలా ఎంపికలు ఉన్న కారణంగా, ప్రతి ఆశీర్వాద్ సుపీరియర్ ఎంపీ ఆటా ప్యాక్ ఇప్పుడు క్వాలిటీ సర్టిఫికెట్ తో అందజేస్తున్నామని అన్నారు. ఇది తన నాణ్యతా ప్రమాణాల గురించి రాతపూర్వకమైన హామీని, నాణ్యతను నిర్ధారించడానికి రోజూ నిర్వహించే పరీక్షల వివరాలను అందిస్తుందని చెప్పారు. ఆశీర్వాద్ తో, శ్రేష్టతకు హామీ చేకూరడమే కాకుండా భరోసా కూడా ఇవ్వబడుతుందని, గింజ నుండి ఆటా వరకు శ్రేష్టత యొక్క ప్రయాణాన్ని ప్రధానాంశంగా చూపించే పలు అంశాలను సర్టిఫికెట్ తెలియ జేస్తుందన్నారు. గోధుమ పిండి స్వచ్ఛత 100 శాతం గోధుమపిండి 0 శాతం మైదా కలిగి ఉండి, పోషకాహార విలువలు, ఫైబర్, ప్రోటీన్ తో ఆశీర్వాద్ వారి 'క్వాలిటీ సర్టిఫికెట్' తెలియచేస్తుందని, ఆశీర్వాద్ సుపీరియర్ ఎంపీఆటా యొక్క ప్రతి ప్యాక్ ఉత్తమమైన పద్ధతులు రూపొందించ బడుతుందని చెప్పారు.

# డా.వాకిటి శ్రీహరికి మంత్రి పదవి జోగులాంబ గద్వాల జిల్లాలో ముదిరాజులు సంబరాలు



**అక్షర వేదం/జోగులాంబ గద్వాల:** డాక్టర్.వాకిటి శ్రీహరికి మంత్రి పదవి రావడంతో జోగులాంబ గద్వాల జిల్లా ముదిరాజులు, సంబరాలు చేసుకున్నారు.గద్వాల పట్టణ కేంద్రంలోని వైయస్సార్ సర్కిల్ నందు,బాణాసంచా కాల్చి,స్వీట్స్ తినిపించుకున్నారు.ఈ సందర్భంగా జోగులాంబ గద్వాల జిల్లా ముదిరాజు నాయకులు కాంగ్రెస్ ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.ముదిరాజ్ సామాజిక వర్గానికి మంత్రి,వర్గంలో చోటు కల్పించినందుకు సీఎం రేవంత్ రెడ్డి,కి ముదిరాజ్ నాయకులు కృతజ్ఞతలు తెలిపారు. భవిష్యత్తులో కూడా ముదిరాజులకు సముచితమైన స్థానం కల్పించాలని కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు కబీర్ దాస్ నరసింహులు,గద్వాల్ తాలూకా అధ్యక్షులు.టి.ఎన్.ఆర్ జగదీష్,గద్వాల్ తాలూకా ప్రధాన కార్యదర్శి దడవై నరసింహులు, నందిన్నె రాఘవేంద్ర,గార్లపాడు శివ,జిల్లా జాయింట్ సెక్రెటరీ నెంబర్ నర్సింహులు,జిల్లా ఉపాధ్యక్షులు గోబ్బర్ శ్రీను,ఆత్మూర్ ఎల్లప్ప,కేకే భాయి,రమేష్,కిట్టు,తదితరులు పాల్గొన్నారు.

# జీ.పీ.ఐ.పొగాకు కంపెనీ వారు రైతులను తీవ్రంగా ఇబ్బంది పెడుతున్నారు

**● బీజేపీ జోగులాంబ గద్వాల జిల్లా మాజీ అధ్యక్షులు ఎస్.రామచంద్రారెడ్డి**



**అక్షర వేదం/అయిజ/అలంపూర్:** భారతీయ జనతాపార్టీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల, సమావేశంలో రామచంద్రారెడ్డి మాట్లాడుతూ జి.పి.ఎ.పొగాకు కంపెనీ వారు, పొగాకును "కాట" వేయకుండా నెలలు తరబడి ఇబ్బంది పెడుతున్నారు నారా పేరుతో ఎకరాకు,7000 వసులు. 18500,లు క్వింటానికి అగ్రిమెంట్ చేసుకుని కొందరు రైతులకు కేవలం క్వింటాలకు 10000,మాత్రమే ఇచ్చారు. కేవలం"చాగపురం" గ్రామంలో 600 బేల్స్ పొగాకు ఇంకా కంపెనీ వారు తీసుకోలేదు.ప్రతి ఎకరాకు 50000, రైతులకు పెట్టుబడి అయినది.వీ.ఎస్.టి. అలైన్స్ కంపెనీ వారు,జిల్లా,లో దాదాపు అందరీ రైతులతో,పొగాకు తీసుకొన్నారు. కావున వెంటనే జి.పి.ఎ.కంపెనీ వారు వేంటనే తీసుకోవాలని రామచంద్రారెడ్డి డిమాండ్ చేశారు.లేని పక్షంలో రైతుల తరుపున పోరాటం చేస్తామని రాబోయే కాలంలో,కూడా కంపెనీ నిర్వాకం బయటపెడుతాం అని అన్నారు.ఈ కార్యక్రమంలో ఇటిక్యాల మండల అధ్యక్షులు అబ్దుల్లా,అయిజ పట్టణ మండల అధ్యక్షులు కంపాటి భగత్ రెడ్డి, గోపాలకృష్ణ, బెల్లంకొండ నాగరాజు, లక్ష్మణాచారి,రాజశేఖర్ రైతులు బోయ వెంకట్రాములు,కురువ నరసింహులు, వడ్డే శివ,బి.రాఘవేంద్ర గొల్ల తిమ్మన్న,బోయ కృష్ణయ్య,రైతులు పెద్ద ఎత్తులో పాల్గొన్నారు.

# గ్రామ పంచాయతీ కార్మికులకు జీవో నంబర్ 60 ప్రకారం వేతనాలు ఇవ్వాలి




**అక్షర వేదం/జోగులాంబ గద్వాల:** తెలంగాణ ప్రగతిశీల గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్, ఐ.ఎఫ్.టు.యు అనుబంధం, ఆధ్వర్యంలో,డి.పి.ఓ నాగేంద్ర,కి వినతి పత్రం అందజేసిన, ఐఎఫ్టియు,జిల్లా కార్యదర్శి. జమ్మిచేడు కార్తీక్,ఈ సందర్భంగా, జిల్లా కార్యదర్శి జమ్మిచెడ్ కార్తీక్ మాట్లాడుతూ, గద్వాల జిల్లా వ్యాప్తంగా దాదాపుగా 5,నుండి 6,నెలల వరకు గ్రామ పంచాయతీ వర్కర్స్ జీతాలు రావడం లేదు అని అన్నారు. గ్రామాభివృద్ధిని కోరుకునే కార్మికులకు నెల నెలా వేతనాలు రాకపోవడం సిగ్గుచేటు అని అన్నారు. అంతేగాక ఎస్.టి.ఓ.లు పంపిణీ చేసిన చెక్కులకు డబ్బులు లేక వర్కర్స్ అకౌంట్లో డబ్బులు జమ కావడం లేదు అని అన్నారు.గ్రామ పంచాయతీ వర్కర్స్ 45 సంవత్సరాలుగా పనిచేస్తూ ఉన్న లిస్టులో పేరు లేనందుకు జీతాలు ఇవ్వం అని సెక్రెటరీ చెప్తున్నారు,తెలియజేశారు. జిల్లా పంచాయతీ శాఖ అధికారి,గ్రామ పంచాయతీ కార్మికులకు ఎదుర్కొంటున్న సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి సాధ్యమైనంత వరకు పరిష్కారం చేస్తానని హామీ ఇవ్వడం జరిగింది.పి.వై.ఎల్,జిల్లా అధ్యక్షులు.బీరెల్లి దానయ్య,కార్యదర్శి హరీష్ ,గంజిపేట కోళ్ల అంజి,మద్దిలేటి,మాణిక్యమ్మ, పాల్గొన్నారు.

# నేడు బీసీ రిజర్వేషన్ సదస్సుకు తీన్మార్ మల్లన్న రాక

**అక్షర వేదం/ఖమ్మం, జూన్ 9 :** ప్రెస్ క్లబ్ లో పొదకంటి రాంబాబు అధ్యక్షతన 42% బీసీల రిజర్వేషన్ అమలు కొరకు జూన్ 10న ఖమ్మంలో ఎంబి గార్డెన్ లో జరుగు సదస్సు జయప్రదం కోరుతూ ప్రెస్ మీట్ నిర్వహించడం జరిగినది. ముఖ్యఅతిథిగా హాజరైన అటువంటి పాల్వంచ రామారావు మాట్లాడుతూ. ఎమ్మెల్సీ అయినటువంటి తీన్మార్ మల్లన్న ఈ సదస్సుకు హాజరు కావడం హర్షించదగ్గ విషయమని బీసీలు గనుక ఈ 42 రెండు శాతం రిజర్వేషన్ను దక్కించుకోకపోతే అంతకంటే పేదరికం అంతకంటే అవమానము ఏముండదని ఇకనైనా రాజకీయాలకు అతీతంగా బీసీ సమాజం ఐక్యం కావాల్సిన సందర్భం ఉంది కనుక దానిలో భాగంగా జరిగే ఈ సదస్సును బహుజన ప్రజానీకం అందరూ జయప్రదం చేయాలి అని అన్నారు . పసుపులేటి నాసరయ్య మాట్లాడుతూ ఖమ్మం జిల్లాలోని భయంకరమైన కుల వ్యవస్థ కొనసాగుతుందని ఒకటి రెండు కులాల మధ్యనే రాజ్యం బందీ అయిపోయిందని వాపోయారు మనం ఐక్యమయ్యేందుకు జరుగు బహుజన సదస్సులను జయప్రదం చేయాల్సిన బాధ్యత ప్రతి బీసీ బిడ్డపై ఉంది అని అన్నారు . ముదిరాజ్ రాష్ట్ర నాయకులు లింగనబోయిన లక్ష్మణ్ రావుల హనుమంతరావు మాట్లాడుతూ బీసీలు తక్షణమే కమ్మారెడ్లు యలమలు పార్టీలను విడకపోతే మన జాతులకు మనము ద్రోహం చేసిన వాళ్లమవుతామని తక్షణమే ఆ పార్టీలను వీడాలని సూచించారు . జరగబోయే ఈ సదస్సును ముదిరాజ్ సోదరులు జయప్రదం చేయాలని కోరారు . తీన్మార్ మల్లన్న టీం ఖమ్మం జిల్లా అధ్యక్షులు పెద్దప్రోలు కోటేశ్వరరావు మాట్లాడుతూ తీన్మార్ మల్లన్న తో పాటు రిటైర్ జస్టిస్ చంద్ర కుమార్ కూడా బీసీ రిజర్వేషన్ సదస్సు రావటం ఆశించదగ్గ విషయమని ఈ సదస్సు ద్వారా ఈ రాష్ట్రానికి ఈ దేశానికి ఖమ్మం జిల్లా బహుజన ప్రజానీకం ఒక సంకేతం ఇవ్వబోతుందని అన్నారు . ఈ కార్యక్రమంలో టీవీ రాజు , పెళ్లూరి విజయ్ కుమార్ తదిరులు పాల్గొన్నారు .

# జూలై 9న దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయండి

**● సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు భూపాల్ పిలుపు**




అక్షరవేదం/గోదావరిఖని: జూన్ 09: గోదావరిఖని సిఐటియు శ్రామిక భవన్‌లో సోమవారం పెద్దపెల్లి జిల్లా కమిటీ సమావేశం వేల్పుల కుమారస్వామి అధ్యక్షతన నిర్వహించారు. ముఖ్యఅతిథిగా రాష్ట్ర ఉపాధ్యక్షులు భూపాల్ పాల్గోని మాట్లాడుతూ, దేశంలోని ప్రభుత్వ రంగ సంస్థల రక్షణ కార్మిక వ్యతిరేకమైన నాలుగు లేబర్ కోడ్స్ ను వ్యతిరేకిస్తూ, కేంద్రంలోని నరేంద్ర మోడీ బిజెపి ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ దేశంలోని యావత్తు కార్మిక, కర్షక వర్గం జులై 9న దేశవ్యాప్త సభలో పాల్గొంటున్నారని, జిల్లాలోని సింగరేణి, ఎన్టిపిసి, ఆర్ఎఫ్సిఎల్, సంఘటిత అసంఘటిత రంగ కార్మికులు పెద్ద ఎత్తున సమ్మెలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. పెట్టుబడిదారులకు అనుకూలంగా 29 కార్మిక చట్టాలను మార్చి నాలుగు లేబర్ కోడ్స్ గా తీసుకువచ్చి కార్మిక వర్గాన్ని మొత్తం కట్టు బానిసలుగా మార్చేందుకు ప్రయత్నిస్తున్నారని, ఇలాంటి దుర్మార్గమైన ప్రయత్నాలను తిప్పి కొట్టేందుకు దేశంలోని అన్ని కార్మిక సంఘాలు దేశవ్యాప్తంగా సమ్మె చేయాలని నిర్ణయించాయని, కార్మిక వర్గం 9న జరిగే దేశవ్యాప్తం సమ్మెలో పాల్గొని విజయవంతం చేయాలని భూపాల్ కోరారు. ఈ కార్యక్రమంలో సిఐటియు పెద్దపెల్లి జిల్లా అధ్యక్ష కార్యదర్శులు వేల్పుల కుమారస్వామి, ఎరవెల్లి ముత్యంరావు, జి జ్యోతి, వనజారాణి, సిపెల్లి రవీందర్, మెండె శ్రీనివాస్, అరవింద్, దొమ్మేటి కొమురయ్య, నార్వేట్ల నరసన్న, ఆరేపల్లి రాజమౌళి, నాంసాని శంకర్, ఈదునూరి రాజేశ్వర్, గిట్ల లక్ష్మారెడ్డి, చిప్పకుర్తి చందు పాల్గోన్నారు.

# ఫీజుల నియంత్రణ చట్టాన్ని అమలు చేయాలి: ఎఐఎస్ఎఫ్

**● నిబంధనలు పాటించని పాఠశాలలపై చర్యలు తీసుకోవాలి: జిల్లా కార్యదర్శి రేణుకుంట్ల ప్రీతం**



అక్షరవేదం/గోదావరిఖని: జూన్09: ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలలలో ఫీజుల నియంత్రణ చట్టాన్ని అమలు చేయాలని అఖిలభారత విద్యార్థి సమాఖ్య ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో సోమవారం గోదావరిఖనిలో జరిగిన రౌండ్ టేబుల్ సమావేశంలో ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఏఐఎస్ఎఫ్ పెద్దపల్లి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ సాయి ఆజాద్ అధ్యక్షత వహించగా ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి రేణుకుంట్ల ప్రీతం ముఖ్య అతిథులుగా, జార్జిరెడ్డి పిడి.ఎస్.యూ జిల్లా అధ్యక్షులు బరిగెల ప్రసన్న, బీఆర్ఎస్వి రామగుండం నియోజకవర్గ ఇన్చార్జ్ కొలుగూరి చింటూ హాజరై మాట్లాడుతూ.. ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలలు విద్యార్థులను వారి తల్లిదండ్రులను ఆకర్షించే విధంగా రంగురంగుల కరపత్రాలతో, లేనివి ఉన్నట్టు తప్పుడు ప్రచారం చేస్తూ ఉచిత రవాణా సౌకర్యం, ఫీజులో రాయితీ కల్పిస్తామని మాయ మాటలు నమ్మబలికి విద్యార్థులు పాఠశాలలో చేరిన తర్వాత మొత్తం ఫీజు వసూలు చేస్తున్నారని, తల్లిదండ్రులు మాయ మాటలను నమ్మవద్దని ప్రభుత్వ అనుమతులు పొందిన పాఠశాలలలో మీ పిల్లలను చేర్పించాలని వారు కోరారు. నియమ నిబంధనలు పాటించని పాఠశాలలపై విద్యాధికారులు తక్షణమే చర్యలు తీసుకోవాలని, ఫీజుల నియంత్రణ చట్టాన్ని అమలు చేయాలని వారు డిమాండ్ చేశారు. లేనిపక్షంలో విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో ఐక్య కార్యాచరణ చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ పెద్దపల్లి జిల్లా కోశాధికారి ఎల్కపల్లి సురేష్, గాజుల వినయ్, బన్నీ, రాకేష్ తదితరులు పాల్గోన్నారు.

# బండి పృథ్వీ రాజ్ కేసులను ఎత్తేయాలి: బీఎస్పీ రాష్ట్ర,ఈసీ సభ్యులు ఘనపురం,కృష్ణ

**● పార్టీని బలోపేతం చేయాలి, జిల్లా అధ్యక్షులు,ఆకేపోగు రాంబాబు.**

**● గద్వాల అసెంబ్లీ అధ్యక్షులుగా బండారి ఎస్.రాజు నియామకం**

అక్షర వేదం/జోగులాంబ గద్వాల జూన్ 09: జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలో,సోమవారం బహుజన్ సమాజ్ పార్టీ జిల్లా అధ్యక్షుడు ఆకేపోగు రాంబాబు,ఆధ్వర్యంలో సమీక్ష సమావేశాన్ని ఏర్పాటు చేశారు. సమావేశానికి ముఖ్య,అతిథులు,గా రాష్ట్ర ఈసీ,సభ్యులు ఘనపురం కృష్ణ హాజరైయారు.క్షేత్ర స్థాయిలో పార్టీని బలోపేతం చేయడానికి ప్రతీ ఒక్కరు కృషి,చేయాలనీ అన్నారు. పూలే,అంబేద్కర్,ల సిద్దాంతంను ప్రజలకు చేరు వైయ్యేల కృషి చేయాలన్నారు.ప్రజలకు ఓటు హక్కుపై విస్తృతంగా ప్రచారం చేయాలన్నారు. బహుజన రాజధికారమే అంతిమ లక్ష్యంగా పని చేయాలనీ నాయకులకు కార్యకర్తలకు సూచించారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత బహుజన్ సమాజ్ పార్టీ నాయకులపై అక్రమంగా కేసులను బానయిస్తుందాన్నారు.రాష్ట్ర ఈసీ సభ్యులు బండి పృథ్వీ రాజ్,పై ఇటీవల నమోదు చేసిన కేసులను ఎత్తేయాలని అన్నారు.కక్ష పూరితంగా పార్టీ నాయకులపై కేసులు పెడుతుందన్నారు. ప్రభుత్వంను ప్రశ్నించే నాయకుల గొంతును,ప్రభుత్వం నొక్కేస్తుందన్నారు. ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా పక్కదారి పట్టించడానికి బిఎస్పీ నాయకులపై కేసులను మోపుతుందన్నారు.స్థానిక ఎన్నికలకు సిద్ధంగా బీఎస్పీ నాయకులు ఉండాలని జిల్లా అధ్యక్షులు ఆకేపోగు,రాంబాబు అన్నారు.అనంతరం గద్వాల నియోజకవర్గ అధ్యక్షులు,గా బండారి.ఎస్.రాజు,ను నియమించారు. ఈ సందర్బంగా బండారి,ఎస్.రాజు మాట్లాడుతూ క్షేత్ర స్థాయిలో,పార్టీని బలోపేతం చేయడానికి కృషి చేయడం జరుగుతుందన్నారు. మహనీయుల సిద్ధాంతాలు,ఆశయాల బాటలో ప్రయాణించడం, జరుగుతుందన్నారు. సీనియర్ నాయకులు ఎంజీ కృష్ణ,అలంపూర్ అసెంబ్లీ అధ్యక్షులు శశి వర్మ తేజ,అలంపూర్ అసెంబ్లీ ప్రధాన కార్యదర్శి కోళ్ల మోహన్ రాజ్, మల్దకల్ మండల ప్రధాన కార్యదర్శి రామ్ పోగు నరేష్ కుమార్,ధరూర్ మండల ప్రధాన కార్యదర్శి దేవన్న, ధర్మవరం రాముడు,రవి కుమార్, దేవేందర్,శివ,శివ శంకర్ యాదవ్, ఉదయ్,బీఎస్పీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.





# సింగరేణిలో మారుపేర్ల సమస్య పరిష్కారం దిశగా ముందడుగు..!

**● ఐఎన్టీయూసీ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ ఎస్.నర్సింహారెడ్డి**

అక్షరవేదం/గోదావరిఖని: జూన్09: సింగరేణిలో మారుపేర్ల సమస్య పరిష్కారం దిశగా ముందడుగు పడుతున్నదని ఐఎన్టీయూసీ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ ఎస్.నర్సింహారెడ్డి తెలిపారు. సోమవారం గోదావరిఖనిలోని జనక్ భవన్ లో జరిగిన కార్యకర్తల మీటింగ్లో ఆయన ముఖ్య అతిధిగా హాజరై మాట్లాడారు. అనేక ఏళ్ళుగా ఎదురుచూస్తున్న మారుపేర్ల సమస్యను పరిష్కరించాలని ఐఎన్టీయూసీ సెక్రెటరీ జనరల్ బి.జనక్ ప్రసాద్ డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క దృష్టికి తీసుకెళ్ళగా సానుకూలంగా స్పందించారని తెలిపారు. ఈ సమస్య విషయంలో న్యాయపరమైన సమస్యలను దృష్టిలో ఉంచుకుని, వాటికి పరిష్కారం చూపేలా తగిన సూచనలు ఇవ్వాలని సంబధిత అధికారులకు డిప్యూటీ సీఎం సూచించారని ఆయన చెప్పారు. ముఖ్యంగా ఉద్యోగంలో చేరే కార్మికుల వారసుల వయో పరిమితిని 35ఏళ్ళ నుంచి 40 ఏళ్ళకు పెంపు, సింగరేణి లాభాల నుంచి కాంట్రాక్ట్ కార్మికులకు రూ.5 వేల బోనస్ చెల్లింపు, ప్రమాద బీమా రూ.కోటి వర్తింపు వంటి హక్కులు నెరవేరాయని తెలిపారు. అలాగే కోల్ఇండియా ఉద్యోగుల తరహాలో సింగరేణి కార్మికులకు పెర్క్స్ (ప్రయోజనాలు)పై ఆదాయపు పన్ను మినహాయింపు ఇవ్వాలని, సొంతిల్లు కల అమలు చేయాలని, కార్పొరేట్ మెడికల్ బోర్డు నియామకాల్లో మార్పులు చేయాలని, ఉద్యోగం నుంచి తొలగించిన మైనింగ్ సిబ్బందికి ఒక్కసారి అవకాశం ఇవ్వాలని, హైదరాబాదులో సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి నిర్మించాలని, సింగరేణిలో ఐటి కంపెనీ ఏర్పాటు చేయాలని, స్థానిక ఉద్యోగాలను పెంచేందుకు అనుబంధ పరిశ్రమలు ఏర్పాటుచేయాలని, వివిధ కారణాల వల్ల పెండింగ్‌లో ఉన్న 3,700కు పైగా ఉద్యోగులకు సంబంధించిన కేసుల కోసం ఒకసారి లోక్ అదాలత్ నిర్వహించి పరిష్కరించాలని, సింగరేణి భవిష్యత్తు కోసం కొత్త గనుల ప్రారంభాన్ని వేగవంతం చేయాలని, తదితర అంశాలను జనక్ ప్రసాద్ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క దృష్టికి తీసుకెళ్ళగా, ఆయన సానుకూలంగా స్పందించి వీలైనంత త్వరగా పరిష్కార చర్యలు చేపడతామని హామీ ఇచ్చినట్టు నర్సింహారెడ్డి తెలిపారు. ఈ సమావేశంలో ఆర్జీ 1ఏరియా వైస్ ప్రెసిడెంట్ కె.సదానందం, మహిళా వింగ్ ప్రెసిడెంట్ ఎం.శేషారత్నం, రీజియన్ జనరల్ సెక్రెటరీ ఆరెపల్లి శ్రీనివాస్, జాయింట్ జనరల్ సెక్రెటరీ గడ్డం కృష్ణ, నవీన్ కుమార్, గడ్డం వెంకటేశ్వర్లు, ఎల్.ఆంజనేయులు తదితరులు పాల్గోన్నారు.

# సులబ్ కార్మికులకు చట్టబద్ధ హక్కులు కల్పించాలి..

**● సింగరేణి యాజమాన్యానికి సమ్మె నోటీసు ఇచ్చిన ఐఎఫ్టీయు**



అక్షరవేదం/గోదావరిఖని: జూన్ 09: సింగరేణిలో పనిచేస్తున్న సులబ్ కాంటాక్ట్ కార్మికులకు చట్టబద్ధ హక్కుల అమలుకై ఈ నెల15 నుండి సింగరేణి వ్యాప్తంగా నిరవధిక సమ్మె కై ఎల్ ఈ ఓ (ఎన్టిపిసి) శంకర్రావు కి సమ్మె నోటీస్ అందజేశారు. ఈ సందర్భంగా సింగరేణి కాలరీస్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఏ వెంకన్న మాట్లాడుతూ, సింగరేణి వ్యాప్తంగా సులబ్ కాంప్లెక్స్ లలో సుమారు 200 మందికి పైగా కార్మికులు పనిచేస్తున్నారని వీరికి చట్టబద్ధ హక్కులు అమలు చేయాలని డిమాండ్ చేశారు. సింగరేణి సులబ్ కార్మికులకు ఈ ఎస్ఐ, పిఎఫ్ అమలు చేయాలని కాంట్రాక్టు కార్మికులకు 2018నుండి బోనస్ చెల్లించాలని హెచ్ డి ఎఫ్ సీ బ్యాంకు ద్వారా ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలని పెండింగ్‌లో ఉన్న ఏరియార్స్ ను తక్షణమే చెల్లించాలని సంవత్సరానికి రెండు జతల బూట్లు, రెండు జతల యూనిఫాం లు ఇవ్వాలని ప్రతినెల మాస్కులు, గ్లౌజులు ఇవ్వాలని నిత్యం వాడే కెమికల్స్ వల్ల సహజ మరణం పొందితే ఇన్సూరెన్స్ వర్తింప చేయాలని తదితర డిమాండ్ల సాధన కోసం 15 నుండి నిరవధిక సమ్మెకు పిలుపునివ్వడం జరిగిందని ఈ నిరవధిక సమ్మెలో సులబ్ కార్మికులు అందరు పాల్గొని సమ్మెను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఏ వెంకన్న, ఈ నరేష్, బి అశోక్, ఐ రాజేశం, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# గొంగళ్ళ రంజిత్ కుమార్ జన్మదిన సందర్భంగా జరగబోయే సందరాళ్ల పోటీని జయప్రదం చేయండి

**● నడిగడ్డ హక్కుల పోరాట సమితి,జిల్లా కన్వీనర్ బుచ్చిబాబు.**

అక్షర వేదం/జోగులాంబ గద్వాల: జోగులాంబ గద్వాల జిల్లా నడిగడ్డ హక్కుల సమితి జిల్లా చైర్మన్ గొంగళ్ల రంజిత్ కుమార్,జన్మదిన సందర్బంగా రేపు మధ్యాహ్నం 12 గంటలకు నుండి,సందరాళ్ళ,పోటీ సంబరాలు వుంటాయని అన్నారు. పోటీలో కర్ణాటక,మహారాష్ట్ర మరియు ఆంధ్ర రాష్ట్రా,లనుండి పైల్వాన్లు,పాల్గొంటారని,అలాగే సాయంత్రం 4 గంటల,కు బర్డే కేక్,కటింగ్ కార్యక్రమం వుంటుందని ప్రస్తావించారు.ఈ కార్యక్రమానికి కార్యకర్తలు, నాయకులు,రైతులు, అభిమానులు పాల్గొనాలని,నడిగడ్డ హక్కుల పోరాట సమితి జిల్లా కన్వీనర్ బుచ్చిబాబు,తెలిపారు.ఈ కార్యక్రమంలో విష్ణు,ప్రేమ్ రాజ్, శాంతన్న,చిన్న రాముడు దొడ్డన్న తదితరులు పాల్గొన్నారు






# మూడు నెలల రేషన్ బియ్యం పంపిణీ చేయడం మోడీ ప్రభుత్వంతోనే సాధ్యం

**- రాజవీధిలో పట్టణ అధ్యక్షురాలు రజక జయశ్రీ**

అక్షర వేదం/గద్వాల ప్రతినిధి/జూన్ 09: జోగులాంబ గద్వాల జిల్లా,గద్వాల పట్టణ అధ్యక్షురాలు రజక జయ,శ్రీ ఆధ్వర్యంలో షాప్ నెంబర్ 2603032,రేషన్ దుకాణాన్ని సందర్శించి, ప్రజల,కు రేషన్ బియ్యం పంపిణీ.రేషన్ పంపినీ,ని పరిశీలించిన,బిజెపి జిల్లా అధ్యక్షుడు,రామాంజనేయులు.రేషన్ కార్డు దారులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పంపిణీ చేయాలని రేషన్ డీలర్ల,ను కోరారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు రామాంజనేయులు మాట్లాడుతూ. పేదల సంక్షేమానికి నరేంద్ర మోడి ఎంతో కృషి చేస్తున్నారని అన్నారు. కరోనా,వర్షాకాలం,విపత్తల నేపథ్యంలో,కేంద్ర ప్రభుత్వం,ప్రధాన మంత్రి నరేంద్ర మోడి,దూర దృష్టితో పేదల,కు ఒకేసారి మూడు నెలల రేషన్ బియ్యాన్ని పంపిణీ చేస్తోందన్నారు.ప్రజలు రేషన్ కోసం పరేషాన్ కావద్దని,పంపిణీ చేస్తున్నారని అన్నారు.అర్హులైన ప్రతి ఒక్కరు బియ్యాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి రవి, ఎక్బోటే,రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ బండల వెంకట రాములు,జిల్లా ఉపాధ్యక్షుడు రజక నరసింహ, జిల్లా ఓబీసీ మోర్చా అధ్యక్షుడు దేవా దాస్,బిజెపి నాయకులు మోహన్ రెడ్డి,తదితరులు ఉన్నారు.

# అర్హులకే ప్రభుత్వ ప్రవేశపెట్టిన పథకాలు ఇవ్వాలి



అక్షర వేదం/జైపూర్ జూన్ 09: మంచిర్యాల జిల్లా జైపూర్‌లోని వివిధ గ్రామాల ప్రజలకు అర్హులకే ప్రభుత్వ ప్రవేశపెట్టిన పథకాలు ఇవ్వాలి.ప్రభుత్వము ప్రవేశ పెట్టిన ఇందిరమ్మ ఇళ్లు, రాజీవ్ యువ వికాస్ వంటి పథకాలు అర్హులకే ఇవ్వాలని ఈ రోజు డీ స్ పి ధర్మ సమాజ్ పార్టీ మంచిర్యాల జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ కు వినతి పత్రం ఇవ్వటం జరిగింది

# టెన్త్ టాపర్లను సన్మానించిన ఎస్ఐ రవళి...



కమాన్ పూర్, జూన్ 09 (అక్షర వేదం) : మండలంలోని జూలపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరిగిన ఒక కార్యక్రమంలో పాఠశాల స్థాయిలో పదవ తరగతి మార్చ్ 2025 లో 500 కి పైగా మార్కులు సాధించిన వైద్య శ్రీవరుణ్(572), పెనగొండ హార్దిక్(562), కొయ్యడ అక్షిత(554), కుమ్మం హర్షవర్ధన్(553), తాళ్ళ ఆదిత్య(520) లను కమాన్ పూర్ ఎస్ఐ రవళి చేతుల మీదుగా శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో హెడ్ మాస్టర్ సుజాత, గ్రామ కార్యదర్శి అంబటి శంకర్, మాజీ ఉప సర్పంచ్ పొల్దాసరి సాయికుమార్, మాజీ ఎంపీటీసీ శవ్వ శంకరయ్య, ఆదర్శ నగర్ ప్రాథమిక పాఠశాల హెచ్ఎం పుష్పలత, వీవోఏ ప్రేమలత, కారోబార్ భూమయ్య, బీజేపీ నాయకులు బర్ల రమేష్, సదానందం పాల్గొని విద్యార్థులను సన్మానించారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ మంత్రి

అక్షరవేదం/వనపర్తి :రేవల్లి మండల్ కొంకలపల్లి గ్రామానికి చెందిన కొంకల పార్వతమ్మ,కొంకల బుచ్చన్న ఆహ్వానం మేరకు వారి కుమారుడు,ఆంజనేయులు, అంకిత,కోడలు సుప్రజ ల వివాహం ఆదివారం జరిగింది. సోమవారం వారి నివాసానికి వెళ్లి మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి నూతన వధూవరులను అక్షింతలు వేసి ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు నాగం తిరుపతి రెడ్డి మాజీ జెడ్పిటిసి భీమయ్య శివరాం రెడ్డి జగదీష్ రాము మధు అరవింద్ రెడ్డి బీరం కృష్ణారెడ్డి రమేష్ రాములు కార్యకర్తలు గ్రామస్తులు తదిరులు పాల్గొన్నారు





# బడిబాట కార్యక్రమం....

**అక్షర వేదం/కమాన్ పూర్ :** కమాన్ పూర్ మండలంలోని జూలపల్లి గ్రామంలోని గ్రామ పంచాయతీ కార్యాలయం ఆవరణలో సోమవారం బడి బాట గ్రామ సభ నిర్వహించారు. అనంతరం గ్రామంలో బడి ఈడూ పిల్లలను బడిలో చేర్పించాలని ర్యాలీ తో ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి అంబటి శంకర్, ప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యాయులు, ఉపాధ్యాయురాళ్లు, ఏ. ఎన్. ఎమ్, ఆశ కార్యకర్తలు, అంగన్వాడీ టీచర్లు పాల్గొన్నారు.

# సేవాగుణానికి ప్రతిరూపం వాసు..!

**- ఆపద అని తెలిస్తే నేనున్నానంటూ ముందు వరసలో నిలుస్తాడు. సదాశయ జాతీయ ప్రచార కార్యదర్శి కె ఎస్ వాసు**





**అక్షరవేదం/గోదావరిఖని: జూన్ 09:** రామగుండం కార్పొరేషన్ పరిధిలో ఎవరికి ఏ ఆపద వచ్చినా ఈ ప్రాంత ప్రజలలో ఆపద్బాంధవుడిలా కె ఎస్ వాసు నిలిచాడు. నేత్రదానం, అవయవ, శరీర దానం, రక్తదానంపై ప్రస్తుత సమాజంలో అవశ్యకతపై సదాశయ ఫౌండేషన్ జాతీయ ప్రచార కార్యదర్శిగా ప్రతి ఒక్కరికి విస్తృత అవగాహన కల్పిస్తూ.. నేడు 25వ సారి రక్తదానం చేసి ఆప్తుడుగా నిలిచారు. సోమవారం రామగుండం కార్పొరేషన్ కార్యాలయంలో 100రోజుల ప్రణాళికలో భాగంగా జరిగిన రక్తదాన శిబిరంలో అడిషనల్ కలెక్టర్ జె అరుణశ్రీ చేతుల మీదుగా కె ఎస్ వాసు అభినందన పత్రం అందుకున్నారు. ఈ సందర్భంగా పలువురు అధికారులు, సిబ్బంది, వాసు చేస్తున్న సేవలను అభినందించారు.

# పూర్వ విద్యార్థుల సమ్మేళనం

**అక్షర వేదం/మంథని: జూన్ 9:** 1973-75 విద్యా సంవత్సరం పూర్వ విద్యార్థులం అందరం ఒక కార్యక్రమాన్ని రూపకల్పన చేయడం జరిగిందని 1975 ఇంటర్మీడియట్ బ్యాచ్ పూర్వ విద్యార్థుల సమ్మేళనం నిర్వాహకులు తెలిపారు.సోమవారం మంథని డివిజన్ మీడియా ప్రెస్ క్లబ్ లో వారు విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు.వారు మాట్లాడుతూ రాబోయే జూన్15వ తారీకు రోజున శివకిరణ్ గార్డెన్ లో పూర్వ విద్యార్థుల సమ్మేళనం నిర్వహించుటకు ఆహ్వానాలు పంపించడం జరిగిందన్నారు. ఆహ్వానం అందని వారు కూడా సహృదయంతో అర్థం చేసుకొని ఫోన్ ద్వారా సంప్రదించి కూడా రావచ్చునని కోరారు. ప్రతి ఒక్కరూ కుటుంబంతో సహా భార్య పిల్లలతో కార్యక్రమానికి హాజరై ఆనందాన్ని పంచుకొని అందరికీ ఆనందాన్ని పంచాలని కోరారు. అందరూ వస్తేనే కార్యక్రమం దిగ్విజయంగా జరుగుతుంది కాబట్టి ఇంత మంచి కార్యక్రమానికి మీరందరూ హాజరై సహకరించి ఆనందింపజేయాలని కోరుతున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో మంథని విద్యార్థి యువత వ్యవస్థాపకులు కొండేల మారుతి,విశ్రాంత ఉపాధ్యాయులు చందుపట్ల సుధాకర్ రెడ్డి,పారిశ్రామికవేత్త కొమురవెల్లి విజయ్ కుమార్ విశ్రాంత ఉపాధ్యాయులు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.




# అయిజలో అనుమతులు లేని ప్రైవేట్ పాఠశాలలపైన తక్షణమే చర్యలు తీసుకోవాలి



**అక్షర వేదం/అయిజ/అలంపూర్:** అలంపూర్ నియోజకవర్గం జోగులాంబ గద్వాల జిల్లా అయిజ మండల కేంద్రంలో,సదుపాయాలు లేని పాఠశాల,లు పుట్ట గొడుగుల,ల పుట్టుకొచ్చి విద్యను వ్యాపారం చేస్తూన్నారు.మెయిన్ రోడ్ల పక్కన నిర్మించిన ప్రయివేట్ పాఠశాలల అనుమతులను కూడా రద్దు చేయాలి.బి.ఆర్.ఎస్.వి.రాష్ట్ర నాయకులు మరియు జోగులాంబ గద్వాల జిల్లా కో,ఆర్డినేటర్ కురువ పల్లయ్య,జిల్లా కేంద్రంలోని జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ప్రజా వాణి లో కలెక్టర్,కి వినతి పత్రంను అందజేయడం జరిగింది.ఈ సందర్భంగా బీఆర్ఎస్వీ రాష్ట్ర నాయకులు కురువ పల్లయ్య మాట్లాడుతూ.అయిజ మండలం,లో వ్యాపారం కోసం పుట్టగొడుగుల పుట్టుకొస్తున్న ప్రైవేటు పాఠశాలలను నియంత్రించాలి.ప్రైవేట్ పాఠశాలలు,ఫీజుల,నియంత్రణ చట్టంలో అమలు చేయడం లేదు విచ్చలవిడిగా తల్లిదండ్రుల,దగ్గర ఫీజులు గుంజతవున్నారు.మరియు అదే విధంగా నాణ్యమైన విద్యను అందించడం లేదు,ఇప్పుడు అయిజ మండల,లో 5,కొత్త ప్రైవేట్ పాఠశాల,లు రాత్రికి,రాత్రే రోడ్ల పక్కన ఇండ్లలో వెలిసినాయి. వాటిలో విద్య ప్రమాణాలు ఏమి లేవు. 1.జీనియస్ గ్లోబల్ స్కూల్ 2.సన్ సైన్ స్కూల్,3.గాయత్రి స్కూల్,4.వైష్ణవి స్కూల్,5.సహస్ర విద్యానికేతన్ స్కూల్.వీటికి అనుమతులు లేవు అయినా పాంప్లెంట్లు ప్రింట్ చేసి అడ్మిషన్ల కోసం వేటాడుతున్నారు.ఇవి మొత్తం రోడ్లకు పక్కన ఉన్నాయి వీటి,లో ఎటువంటి సౌకర్యాలు లేవు.అదే విధంగా అయిజ మండల కేంద్రం,లో కాకతీయ స్కూల్లో టెన్త్ క్లాస్ కు పరిమిషన్ లేకున్నా అడ్మిషన్స్ తీసుకుంటున్నారు.వీటి పైన చర్యలు లేవు.జిల్లా,లోని అన్ని ప్రైవేటు పాఠశాలల్లో కూడా సరైన బాత్రూమ్స్ లేవు,మౌలిక సదుపాయాలు కల్పించడం లేదు. అట స్థలాలు లేవు,ప్రహరి గోడలు లేవు ఫైర్ సేఫ్టీ లేదు.బస్సులలో పరిమితికి మించి విద్యార్థులను తరలిస్తున్నారు.ఇప్పుడు స్కూల్స్ ప్రారంభమవుతున్న,సందర్భంగా విద్యార్థులు తల్లిదండ్రులను పట్టి పీడిస్తున్నారు.స్కూల్స్ బుక్స్ డబ్బులు,డ్రస్సులకు డబ్బులు అని, పిల్లల తల్లిదండ్రులను వేధిస్తున్నారు.అయిజ మండలంలో గతం,లో కృష్ణవేణి స్కూల్లో యజమాన్యం ఫీజు కట్టలేదని విద్యార్థిని చితకబాదిన ఘటనలు ఈ జిల్లా,లో ఎన్నో చోటుచేసుకుని ఉన్నాయి.అదే విధంగా జిల్లాల, లోని వివిధ కార్పొరేటు పేర్లతో ముసుగేసుకుని వచ్చి లక్షల్లో ఫీజులు పెట్టి దండుకుంటున్నారు. వాటి పైన కూడా చర్యలు తీసుకోవాలని తెలిపారు.ప్రైవేటు పాఠశాలల్లో విద్య,ప్రమాణాలు లేవు.నాణ్యమైన విద్యను అందించకుండా కేవలం డబ్బులను దండుకోవడానికి మాత్రమే ప్రవేటు పాఠశాలలు,నిర్మించి కార్పొరేట్ గద్దలాగా తయారై బడుగు బలహీన వర్గాలను,పేదలను,రక్త జలగలాగా పీల్చుగా తింటున్నాయి. కావున తక్షణమే అటువంటి ప్రైవేట్ పాఠశాల,పైన కఠినమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో గాజుల కృష్ణ,క్రాంతి,మహేష్,నరేష్ తదితరులు ఉన్నారు.

# చెన్నూర్ శాసన సభ్యునకు మంత్రి పదవి రావడంతో నియోజకవర్గంలో సంబరాలు




**అక్షర వేదం/చెన్నూరు జూన్ 09 :** చెన్నూర్ శాసనసభ సభ్యులు చెన్నూర్ శాసనసభ సభ్యులు డా. వివేక్ వెంకటస్వామి తెలంగాణ రాష్ట్ర మంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన సందర్భంగా రాష్ట్ర వ్యాప్తం గా హర్షాతిరేకాలు వ్యక్తమవుతున్నాయి. SC సామాజిక వర్గానికి చెందిన ప్రముఖ నాయకుడిగా ఆయనకు మంత్రిగా అవకాశం లభించడం పట్ల కాంగ్రెస్ పార్టీ శ్రేణులు హర్షం వ్యక్తం చేస్తున్నాయి.డా. వివేక్ గారు 2009 నుండి 2014 వరకు పెద్దపల్లి పార్లమెంటు సభ్యులుగా ప్రజాసేవలో ముందుండి నడిచారు. అనంతరం 2023లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో చెన్నూర్ నియోజకవర్గం నుంచి గెలుపొందడంతో ప్రజల మద్దతును మరోసారి చాటించారు. ప్రజా సమస్యలపై విశాల దృష్టితో, నిరంతరంగా పోరాడుతూ, సామాజిక న్యాయానికి వేదికగా మారారు.ప్రమాణ స్వీకారానికి ముందు డా. వివేక్ తన తండ్రి జి.వెంకటస్వామి గారి విగ్రహానికి పూలమాలవేసి ఆశీర్వాదం తీసుకున్నారు. అనంతరం భారత రాజ్యాంగ నిర్మాత డా. బి.ఆర్. అంబేద్కర్ గారి విగ్రహానికి కూడా పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఇది ఆయనకు ప్రజా సేవపై ఉన్న గౌరవం, మూల్యాలు, మరియు ఆదర్శాల పట్ల ఉన్న నిబద్ధతను ప్రతిబింబిస్తుంది.తెలంగాణ ఉద్యమంలో కీలకపాత్ర పోషించిన నేతగా, ఆయనకు ఈ మంత్రి పదవి లభించడం రాష్ట్ర ప్రజాస్వామ్య వ్యవస్థకు గౌరవాన్ని తీసుకొచ్చిందని కాంగ్రెస్ వర్గాలు భావిస్తున్నాయి.ఈ సందర్భంగా ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి, టీపీసీసీ అధ్యక్షుడు శ్రీ మహేశ్ కుమార్ గౌడ్, పలువురు ప్రముఖ నాయకులు డా. వివేక్ వెంకటస్వామికి హార్దిక అభినందనల తెలిపారు.డా. వివేక్ గారు తన తండ్రి జి.వెంకటస్వామి అడుగుజాడల్లో నడుచుతూ ప్రజల సంక్షేమానికి అంకితభావంతో పనిచేస్తున్నారు

# ప్రధానమంత్రి చిత్రపటానికి పాలాభిషేకం

**అక్షర వేదం/మంథని:** మంథని పట్టణ అంబేద్కర్ చౌరస్తా వద్ద భారత దేశ ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోడీ గారి చిత్రపటానికి పాలాభిషేకం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మంథని పట్టణ అధ్యక్షుడు సబ్బాని సంతోష్ మాట్లాడుతూ దేశ చరిత్రలో ఏ ప్రధానమంత్రి చెయ్యలేని పనిని నరేంద్ర మోడీ యావత్ ప్రజానీకానికి చేయడం జరిగిందని భారత ప్రజానీకానికి అందరికీ మూడు నెలలకు సరిపడా రేషన్ బియ్యాన్ని ఒకేసారి అందివ్వడం చరిత్రలో నిలిచిపోతుందని రానున్న కరోనా విపత్తు భారీ నుండి వర్షకాల వరదల భారి నుండి నేటి ప్రస్తుత ప్రపంచంలో దేశాల మధ్య జరుగుతున్నటువంటి యుద్ధ వాతావరణం తట్టుకోవడానికి ముందస్తు జాగ్రత్తగా భారతదేశ ప్రజానీకం ఎలాంటి విపత్తు సంభవించిన ఆరోగ్య ఆహార భద్రత పరంగా ప్రతి మనిషికి ఆయుష్మాన్ భారత్ని మూడు నెలల రేషన్ని అందించారని తెలిపారు. ఈ కార్యక్రమానికి జిల్లా కౌన్సిల్ మెంబర్ బోగోజు శ్రీనివాస్ బిజెపి సీనియర్ లీడర్ బోయిన నారాయణ బిజెపి కార్యకర్తలు సామల అశోక్ దాసరి శ్రవణ్ ,శ్రీరామోజు లక్ష్మణ్, పార్వతి విష్ణు రేషన్ లబ్ధిదారులు సాయమ్మ, పార్వతమ్మ, గుండేటి లక్ష్మయ్య తదితరులు పాల్గొనడం జరిగింది.



# ప్రభుత్వ ఉద్యోగులపై కేసులను తొలగించాలని అఖిలపక్ష ప్రజా సంఘాల, రాజోలి మండల ప్రజల డిమాండ్






**అక్షర వేదం/అయిజ/అలంపూర్:** జిల్లా కలెక్టర్,కు మరియు జిల్లా ఎస్పీ. ఆఫీస్,లలో,ఎఫ్. ఐ. ఆర్,లో, ప్రభుత్వ ఉద్యోగుల,పై కేసులు తొలగించాలని ఆవేదన వ్యక్తం చేశారు.జోగులాంబ గద్వాల జిల్లా అలంపూర్ నియోజకవర్గం వర్గం రాజోలి మండలం,పెద్ద ధన్వాడ గ్రామం,లో ఏర్పాటు చేయబోతున్న ఇతనాల్ కంపెనీ,కి వ్యతిరేకంగా స్థానిక గ్రామాల ప్రజలు,గత కొంత కాలంగా వ్యతిరేక ఉద్యమం చేస్తున్నారు.ధీనిలో భాగంగా ఈ నెల అనగా 04-06-2025 నాడు వేలాది మంది,స్థానిక ప్రజానీకం,వెల్లి కంపెనీ,ఏర్పాట్లను,వారి సిబ్బంది,కి మధ్య సమస్య పెరిగి,విధ్వంసం చేయడం జరిగింది.దీనిపైన 40 మంది పైన కేసు నమోదు అవ్వడం జరిగింది.ధీనిలో స్థానిక ప్రజల,తో పాటు ఎలాంటి సంబంధం లేని ప్రభుత్వ ఉద్యోగులు ఉన్నారు.దీని విషయం,పైన సోమవారం నాడు గద్వాల జిల్లా కేంద్రంలోని కలెక్టర్ మరియు జిల్లా,ఎస్.పీ.ఆఫీస్,లకు వెల్లి ఎఫ్.ఐ.ఆర్,లో ఉన్న ప్రభుత్వ ఉద్యోగులను తొలగించాలని,అలాగే ఈ ప్రాంతంలో ప్రజల నుంచి ఇంత పెద్ద ఎత్తున వ్యతిరేకత ఉన్నది,కాబట్టి ఎట్టి పరిస్థితి,లోను కంపెనీ పెట్ట రాదని వినతి పత్రం ఇస్తూ తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాజోలి మండలం,లోని వివిధ గ్రామాల ప్రజలు,మహిళలు యువత పెద్ద ఎత్తున తరలి రావడం జరిగింది, అలాగే తమ ఆవేదన,ను జిల్లా కలెక్టర్ ముందు మహిళలు చెప్పుకొచ్చారు.స్థానిక గ్రామాల ప్రజల,తో పాటు జోగులాంబ గద్వాల జిల్లా,జే.ఏ.సీ.నాయకులు ప్రజా సంఘాల నాయకులు,పెద్ద ఎత్తున పాల్గొనడం జరిగింది.

# విద్య హక్కు చట్టం అమలు చేయాలి: పిడిఎస్‌యు



**అక్షర వేదం/మంచిర్యాల జూన్ 09:** మంచిర్యాల జిల్లా వ్యాప్తంగా విద్యాహక్కు చట్టం మరియు ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలల్లో ఫీజు నియంత్రణ చట్టం అమలుకై చర్యలు చేపట్టాలని మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ కి పి డి స్ యు విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా పిడిఎస్ యు రాష్ట్ర ఉపాధ్యక్షులు డి.శ్రీకాంత్ మాట్లాడుతూతెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ విద్యాసంస్థల్లో పేరుకుపోయిన సమస్యలను పరిష్కరించలేదు, ప్రభుత్వం మౌలిక వసతులు కల్పనకు కృషి చేయలేదు.మరోపక్క విద్యార్థులు లేరనే సాకుతో రెండువేల ప్రభుత్వ పాఠశాలల మూసివేతకు ప్రభుత్వం పూనుకుంటుంది. అలాగే కార్పొరేట్, ప్రైవేట్ పాఠశాలల్లో యాజమాన్యాలు ముందస్తు అడ్మిషన్లు చేస్తూ విచ్చలవిడిగా పాఠశాలలను నెలకొల్పుతూ అధిక ఫీజులను వసూలు చేస్తున్నారు. విద్యాహక్కు చట్టం అమలుకు నోచుకోవడం లేదు.ఏ ఒక్క పాఠశాలల్లో కూడా చట్టం ప్రకారం పేద విద్యార్థులకు 25% ఉచిత అడ్మిషన్లు ఇవ్వడం లేదు.కనీసం విద్యాశాఖకు మంత్రిని కూడా కాంగ్రెస్ రాష్ట్ర ప్రభుత్వం కేటాయించకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నది. ఒకపక్క కాంగ్రెస్ ప్రభుత్వం ప్రైవేట్ పాఠశాలల్లో ఫీజు నియంత్రణ కొరకు ఈ ఏడాదే ఫీజు నియంత్రణ చట్టం అమలు చేస్తామని ప్రకటించి మరోపక్క యాజమాన్యాలు ముందుస్తు ఫీజులు వసూలు చేస్తున్నప్పటికిని ఇంకా కాలయాపన చేస్తున్న పరిస్థితి ఉన్నది.కాబట్టి ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని ప్రగశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం(పిడిఎస్ యు) ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం.లేని యెడల రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన నిర్వహిస్తామని హెచ్చరిస్తున్నాం.ఈ కార్యక్రమంలో పిడిఎస్ యు జిల్లా ఉపాధ్యక్షులు పి.సికిందర్, కార్తీక్,పాల్గొన్నారు.**డిమాండ్స్:** 1.ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పించి. మూసివేసిన బడులను తెరిపించాలి.2. ప్రైవేట్ కార్పొరేట్ పాఠశాలల్లో 20 శాతం పేద విద్యార్థులకు అడ్మిషన్లు ఇవ్వాలి ఉచిత విద్య అందించాలి. 3. ఫీజులు నియంత్రణ చట్టం అమలుపై చర్యలు చేపట్టాలి. 4. బెస్ట్ అవైలబుల్ పాఠశాలల్లో బకాయిలు విడుదల చేసి,సీట్లను పెంచాలి. 5. విద్యాశాఖ మంత్రిని నియమించాలి. 6. కార్పొరేట్ విద్యాసంస్థలను రద్దు చేయాలి.విప్లవ అభినందనలతో. డి. శ్రీకాంత్ పి డి స్ యురాష్ట్ర ఉపాధ్యక్షులు9390341034.

# భారతదేశం నరేంద్ర మోడీ తీరుతో ప్రపంచం గర్వపడింది

**● అడిగ్మెంట్ డివిజన్ బిజెపి అధ్యక్షులు సాయి కృష్ణ యాదవ్**

**అక్షర వేదం,హైదరాబాద్:** దేశంలో 11 ఏళ్ల మోడీ పాలన ఆపరేషన్ సింధూర్ సైనికుల ధైర్య సాహసాలు ఉగ్రవాదంపై పై చేయి సాధించి విజయాన్ని చేకూర్చిన భారతదేశం ప్రధాని నరేంద్ర మోడీ తీరుతో ప్రపంచ దేశాలు గర్వించాయని అడిక్మెట్ డివిజన్ బిజెపి అధ్యక్షులు సాయి కృష్ణ యాదవ్ అన్నారు. సోమవారం డివిజన్ నూతన కార్యవర్గ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా బిజెపి ఓబీసీ మోర్చా జాతీయ కార్యవర్గ సభ్యులు పూసరాజు, స్టేట్ కౌన్సిల్ మెంబర్ శేష సాయి హాజరయ్యారు. ఈ సందర్భంగా డివిజన్ పూర్తిస్థాయి కమిటీని నియమించారు. వైస్ ప్రెసిడెంట్ సుజజా, చంద్రశేఖర్, ఓం ప్రకాష్, ప్రదీప్ కుమార్, ప్రధాన కార్యదర్శి కే రాజకుమార్, గంగుల జనార్దన్ రెడ్డి, సెక్రటరీ కవిత రాజ్ కుమార్ బాలరాజ్ నర్సింగ్, ట్రెజరర్ కుమారి నియమితులయ్యారు. అనంతరం పూసరాజు మాట్లాడుతూ ఎన్నో ఏండ్ల కళ అయినా జనగణన కేంద్ర ప్రభుత్వం ప్రధాని మోడీ చేపట్టారని దీనిలో భాగంగా కులగణన కూడా చేపట్టడం సంతోషకరమన్నారు. రొయ్యూరు శేష సాయి మాట్లాడుతూ గత 11 సంవత్సరాల పాలనలో ప్రధాని మోడీ తీసుకున్న నిర్ణయాలు విజయాలను వివరించారు. కేంద్రంలో ప్రధాని మోడీ బాధ్యతలు చేపట్టిన తర్వాత భారతదేశం ప్రపంచ దేశాల్లో ఒక గుర్తింపును తెచ్చుకుందని తెలిపారు. అలాంటి పార్టీకి ప్రధానికి మనతోపాటు ప్రజల మద్దతు ఉండాలని కోరారు.



# ఎమ్.ఆర్.పీ.ఎస్.తెలంగాణ రాష్ట్ర అధికార ప్రతినిధి బుర్రి సతీష్ మాదిగకు ఘన స్వాగతం

### కేటిదొడ్డి మండల,ఇన్చార్జి గువ్వలదిన్నె జంబయ్య



**అక్షర వేదం/కేటిదొడ్డి/గద్వాల జూన్ 09:** జోగులాంబ గద్వాల జిల్లా గద్వాల్ నియోజకవర్గం,కేటిదొడ్డి మండలం,ఉమిత్యల, సోంపురం గ్రామాల,లో కమిటీల ఎన్నిక సమావేశం,కి ఘన స్వాగతం పలుకుతున్న నా జాతి ప్రజలు విద్యార్థులు యువకులు మహిళలు కేటిదొడ్డి మండల ఇన్చార్జి గువ్వలదిన్నె జంబయ్య, ఉమిత్యాల తిమ్మప్ప ఆధ్వర్యంలో ముఖ్య అతిథి,బుర్రి సతీష్ మాదిగ ఎమ్.ఆర్.పీ.ఎస్.తెలంగాణ రాష్ట్ర అధికార ప్రతినిధి జోగులాంబ గద్వాల జిల్లా ఇన్చార్జ్,ఈ సమావేశాన్ని సమన్వయం చేసిన ఎమ్.ఆర్.పీ.ఎస్.జోగులాంబ గద్వాల జిల్లా కన్వీనర్ పోగుల రాజేష్ మాదిగ,ఎమ్.ఆర్.పీ.ఎస్ ఎమ్.ఎస్.ఎఫ్.జోగులాంబ గద్వాల జిల్లా కో,ఇన్చార్జి మీసాల గణేష్ మాదిగ సమావేశం ముఖ్య అతిథి బుర్రి సతీష్ మాదిగ మాట్లాడుతూ సామాజిక ఆర్థిక,రాజకీయ అసమానతలను నిర్మూలించి సమానత్వాన్ని సాధించడమే ఎమ్మార్పీఎస్ ఆశయం,అని అన్నారు. సమాజ మద్దతుతో సుదీర్ఘ కాలం పాటు ఉద్యమం నడిపి విజయం సాధించాం.ఇగ సమాజంలోని అన్ని వర్గాల ప్రజల శ్రేయస్సు కోసం నిబద్ధతతో నిలబడదాం.భారతదేశంలో అంబేద్కర్ ఉన్నప్పటి నుండి ఇంకా మిగిలి ఉన్న సమస్యలపై దేశవ్యాప్త ఉద్యమాన్ని నిర్మిస్తాం.ఎమ్.ఆర్.పీ ఎస్.జులై నెల 07వ తేదీన 31వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను గ్రామ గ్రామాన ఘనంగా నిర్వహించాలి,అని పేర్కొన్నారు. సామాజిక ఆర్థిక రాజకీయ అసమానతలు లేని నూతన,సమాజ నిర్మాణం,కాంక్షిస్తూ ఎమ్మార్పీఎస్ ఉద్యమం తన ప్రయాణాన్ని కొనసాగిస్తుందని,మహాజన నేత పద్మశ్రీ మందకృష్ణ మాదిగ,సారధ్యంలో దేశవ్యాప్తంగా పాలకులు పట్టించుకొని సమస్యలను గుర్తించి అన్ని వర్గాల ప్రజల సంక్షేమం కోసం,ఎమ్.ఆర్.పీ ఎస్.ఉద్యమిస్తుందని ఎమ్మార్పీఎస్ తెలంగాణ రాష్ట్ర అధికార ప్రతినిధి బుర్రి సతీష్ మాదిగ తమదైన శైలిలో స్పష్టం చేయడం జరిగింది.మాదిగ సమాజానికి దక్కవలిసిన రిజర్వేషన్ హక్కుల కోసం పోరాడుతూనే మరోవైపు నిరాదరణకు గురైన వర్గాలైన వికలాంగులు,వృద్దులు, వితంతువుల కోసం పోరాడి వారికి పెన్షన్లు సాధించడం జరిగింది.గుండె జబ్బుల చిన్నారులకు ఉచిత ఆపరేషన్లు ఆరోగ్యశ్రీ పథకం,ఎస్సీ ఎస్టీ ఉద్యోగుల ప్రమోషన్లలో రిజర్వేషన్లు,తెలంగాణ అమరుల కుటుంబాలకు ఉద్యోగాలు మహిళ భద్రత కోసం,ఫాస్ట్ ట్రాక్ కోర్టులు, తెల్లరేషన్ కార్డు,ప్రజలకు 6,కిలోల బియ్యం పెంపు మొదలగు ఫలితాలను ఎమ్మార్పీఎస్ సాధించిందని అన్నారు.ఈ ఫలాలు కేవలం మాదిగల కోసం చేసినవి కావని,అన్ని వర్గాల సంక్షేమం సామాజిక బాధ్యతతో చేసిన ఉద్యమలని అని అన్నారు.కాబట్టి సమాజ హితమే ధ్యేయంగా ఎమ్మార్పీఎస్ పోరాడుతుందని అన్ని వర్గాల ప్రజలు గుర్తించాలని అన్నారు.సమాజ మద్దతుతో సుదీర్ఘ కాలం పాటు ఉద్యమం నడిపి విజయం సాధించాం.ఇక సమాజంలోని అన్ని వర్గాల ప్రజల శ్రేయస్సు కోసం నిబద్ధతతో నిలబడతామని,స్వాతంత్రం వచ్చి 67 ఏళ్లు గడుస్తున్నా,ప్రజల సమస్యలు, పేదల బాధలు,ఎక్కడ అక్కడనే మిగిలిపోయి ఉన్నాయని, అందుకే అంబేద్కర్,ఉన్నప్పటి నుండి మిగిలిన సమస్యలపై ఉద్యమాన్ని ఉదృతం చేస్తాం.ప్రజలందరినీ ఏకం చేసి ఉద్యమిస్తామని అన్నారు.కనుక వర్గీకరణ సాధించిన నేపథ్యంలో సమాజానికి కృతజ్ఞతగా భవిష్యత్ ఉద్యమ కార్యాచణతో ముందుకు సాగుతామని,మాదిగల కోసం ముప్పై ఏళ్లుగా జరిగిన రాజీలేని పోరాటం విజయవంతమై తెలంగాణ,లో ఆంధ్రప్రదేశ్,లో ఎస్సీ వర్గీకరణ అమలు జరుగుతుందని అన్నారు.ఈ విజయానికి కారణం ఎమ్మార్పీఎస్ ఉద్యమానికి అన్ని వర్గాల ప్రజలు అందించిన సహకారమే అని అన్నారు.దేశంలో ఎన్నో,కుల ఉద్యమాలు పుట్టినప్పటికీ,లక్ష్యం సాధించే వరకు ఏ ఉద్యమం నిలబడ లేకపోయాయి కాని ఎమ్మార్పీఎస్ మాత్రమే సజీవంగా నిలబడి లక్ష్యం చేరిందని దానికి సమాజం ఇచ్చిన సహకారమే ప్రధాన కారణమని అన్నారు.ఈనేపథ్యంలో ఎమ్మార్పీఎస్ 31 ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించాలని నాయకులకు కార్యకర్తలకు పిలుపునిచ్చారు.అనంతరం కమిటీ ఎన్నిక చేయడం జరిగింది.కేటీదొడ్డి మండలం ఉమిత్యాల గ్రామం, ఎమ్.ఆర్.పీ.ఎస్.గ్రామ కమిటీ. అధ్యక్షులు,దేవరాజు మాదిగ,అధికార ప్రతినిధి,గోవిందు మాదిగ,ఉపాధ్యక్షులు పాండు మాదిగ,కుర్మన్న మాదిగ,ప్రధాన కార్యదర్శి కృష్ణ మాదిగ,గురు మాదిగ, కార్యదర్శి,రాజేష్ మాదిగ,జై చంద్ర మాదిగ,కార్యవర్గ సభ్యులు సురేష్ మాదిగ,ప్రకాష్ మాదిగ,కార్తీక్ మాదిగ,సురేష్ మాదిగ,అంజి మాదిగ,సింహాద్రి మాదిగ,అంజి మాదిగ సొంపురం ఎం.ఆర్.పి.ఎస్ గ్రామ కమిటీ అధ్యక్షులు దేవదాస్ ఉపాధ్యక్షులు జాంబన్న,భీమయ్య అధికార ప్రతినిధి నర్సింలు,ప్రధాన కార్యదర్శి భీమయ్య,ప్రచార కార్యదర్శి ఆంజనేయ,మహదేవ్ కార్యదర్శులు చిన్నతిమ్మప్ప,తిమ్మప్ప, అధ్యక్షులు హన్మంతు కమిటీ సభ్యులు చెంచలయ్య, మారెప్ప,తిమ్మయ్య,బదేశాబ్.సామాజిక దండోరా ఉద్యమ నమస్సులతో,మీ పోగుల రాజేష్ మాదిగ,ఎమ్.ఆర్.పీ.ఎస్ జోగులాంబ గద్వాల జిల్లా కన్వీనర్.



## రాష్ట్ర మంత్రి వాకిటి శ్రీహరి ముదిరాజ్‌కి శుభాకాంక్షలు తెలియజేసిన ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి

**అక్షరవేదం/వనపర్తి :** రాష్ట్ర క్యాబినెట్ విస్తరణలో భాగంగా నూతనంగా మంత్రి పదవి పొందిన వాకిటి శ్రీహరి ముదిరాజ్ ని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి సోమవారం హైదరాబాదులోని తన నివాసంలో కలిసి పుష్పగుచ్ఛం, శాలువాతో సత్కరించి అభినందనలు తెలియజేశారు.కాంగ్రెస్ పార్టీలో పార్టీ కోసం పనిచేసే వారికి తప్పకగుర్తింపు ఉంటుందని ఆయన అన్నారు.రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి నిబద్ధతతో పనిచేసిన మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి ముదిరాజ్ మంత్రి పదవి ఇస్తామని ప్రకటించి ఇచ్చిన మాట ప్రకారం మంత్రి పదవి ఇచ్చి తన నిబద్ధతను నిరూపించుకున్నారని ఆయన అన్నారు.

## గిన్నిస్ రికార్డు సాధించిన నృత్య కళాకారులను సన్మానించిన గద్వాల ఎమ్మెల్యే

- నృత్య ప్రదర్శనతో గద్వాలకు ప్రపంచ వ్యాప్తంగా పేరు తీసుకురావడం అభినందనీయం





**అక్షర వేదం/గద్వాల్ ప్రతినిధి జూన్ 9:** రాష్ట్ర రాజధాని హైదరాబాదు గచ్చిబౌలి స్టేడియం 2023 లో జరిగిన గిన్నిస్ బుక్ వరల్డ్ రికార్డులో దివ్యం నృత్యంలో శిక్షణ పొందిన 18 మంది చిన్నారులు గద్వాల జిల్లా నుంచి పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న 18 మంది చిన్నారులకు గిన్నిస్ రికార్డు సాధించారు. జూన్ 9 జిల్లా కేంద్రంలోని బాల్ భవన్ లో జరిగిన సన్మాన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి హాజరయ్యారు. చిన్నారులకు ఎమ్మెల్యే చేతుల మీదుగా గిన్నిస్ రికార్డు ప్రశంసా పత్రాలను అందజేసి అభినందించారు.ఎమ్మెల్యే మాట్లాడుతూ..విద్వత్ గద్వాల గా పేరుగాంచిన ఈ ప్రాంతాన్ని చిన్నారులు తమ నృత్య ప్రదర్శనతో గిన్నిస్ బుక్ రికార్డు సాధించడం అభినందనీయమని కొనియాడారు. గద్వాల ప్రాంతాన్ని దేశవ్యాప్తం చేయడం సంతోషకరమన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లల్ని విద్యతో పాటు క్రీడలు మరియు సాంస్కృతిక కార్యక్రమాలపై మక్కువ పెంచుకునేలా ప్రోత్సహించాలని సూచించారు.చిన్నారులచే నిర్వహించిన కార్యక్రమాలు వీక్షకులను ఆకర్షించాయి ఈ కార్యక్రమంలో హైదరాబాదు నుంచి విజయ్ మాధవి , కూచిపూడి గ్రామం నుంచి డాక్టర్ ఏలేశ్వరం వెంకటేశ్వర్లు,ప్రైవేట్ పాఠశాలల కరస్పాండెంట్ లు బాబు నాయుడు, బిచుపల్లి, ప్రదీప్, పత్తిశ్రీధర్, శృతిలయ ఆర్ట్స్ శెట్టి అమరేష్,మాజీ ఎంపీపీ విజయ్, మాజీ మున్సిపల్ చైర్మన్ వేణుగోపాల్,మాజీ కౌన్సిలర్స్ శ్రీనివాసులు, పూడూరు కృష్ణ, సుధాకర్, నాయకులు గోవిందు,కురుమన్న, కృష్ణ, ధర్మ నాయుడు,సంగాల నరసింహులు,దౌలన్న, రామాంజనేయులు ,వీరేష్,గాంధీ, గువ్వల గోపాల్,పరుశు రాముడు , ప్రవీణ్, మోహన్ యాదవ్ మహబూబ్,రాజు,తదితరులు పాల్గొన్నారు.

## మండల ప్రాథమికోన్నత పాఠశాల నిమ్మగూడెంలో బడిబాట

- ప్రధానోపాధ్యాయులు జి పాపయ్య



**అక్షర వేదం/మహా ముత్తారం, జూన్ 9:** మండలంలోని నిమ్మగూడెం గ్రామంలో మండల ప్రాథమికోన్నత పాఠశాల ఆధ్వర్యంలో బడిబాట కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొని ప్రైవేటు పాఠశాలలకు దీటుగా వినూత్న పద్ధతిలో కరపత్రములు ముద్రించి గ్రామంలోని ప్రతి ఇంటికి వెళ్లి కరపత్రములు పంచుతూ ఒకటి నుంచి ఏడవ తరగతి వరకు ఉచిత ఇంగ్లీష్ మీడియం విద్యాబోధ అందించబడుతుందని ఉన్నత విద్యా అర్హతలు కలిగిన అపార అనుభవం కలిగిన సుశిక్షితులైన ఉపాధ్యాయులచే విద్యా బోధన, ప్రతి విద్యార్థి పై ప్రత్యేక శ్రద్ధ చదువులో వెనుకబడిన విద్యార్థులకు ప్రత్యేక విద్యా బోధన, గ్రంథాలయం, ధ్యానం, యోగ వ్యాయామం, ఆటలు క్విజ్ పోటీలు నిర్వహించడం మానసిక ఉల్లాసం, సృజనాత్మకత, చిత్రలేఖనం, పాటలు, నృత్యము,సహపాఠ్య కార్యక్రమాలు నిర్వహించడం, పి.టి.ఎం. ద్వారా విద్యార్థుల ప్రగతిపై సమీక్షించడం,ఐపీఎల్ ప్యానెల్ బోర్డు ద్వార డిజిటల్ విద్యా బోధించబడుతుందని ఉపాధ్యాయులు మల్లేష్, రాజేంద్రం,రవీందర్,సంపత్,శృతి పాల్గొని వివరించారు.

## యువత క్రమశిక్షణతో లక్ష్యాన్ని సాధించాలి

- సి.ఎస్.ఆర్ క్లబ్ లో అగ్నివీర్ శిక్షణ కేంద్రం ముగింపు కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్





**అక్షరవేదం/గోదావరిఖని: జూన్09:** యువత క్రమశిక్షణతో కృషిచేసి లక్ష్యాన్ని సాధించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. సోమవారం పెద్దపల్లి జిల్లా గోదావరిఖనిలోని సి.ఎస్.ఆర్ క్లబ్ అగ్నివీర్ శిక్షణ కేంద్రం ముగింపు కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, అగ్ని వీర్ పరీక్షలకు సిద్ధమయ్యే యువకులకు ఉచిత శిక్షణ అందించేందుకు సింగరేణి సంస్థ అవసరమైన స్థలం కేటాయించిందని, అదేవిధంగా నాణ్యమైన శిక్షణ యువతకు అందించేందుకు అవసరమైన నిధులను ఎన్టిపిసి రామగుండం సంస్థ స్పాన్సర్ షిప్ చేసినందుకు కలెక్టర్ అభినందించారు. ఏప్రిల్ నుంచి నేటి వరకు ఉచిత వసతి తో కూడిన శిక్షణ 140మంది అభ్యర్థులకు అగ్నివీర్ రాత పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించేందుకు అందించామని అన్నారు. రాబోయే రోజుల్లో వీరికి ఫిజికల్ పరీక్షలో ఉత్తీర్ణత సాధించేందుకు అవసరమైన శిక్షణ కూడా ఉచితంగా అందించేందుకు ఏర్పాటు చేస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. అగ్ని వీర్ రిక్రూట్మెంట్ పరిధిలో ఇక్కడ శిక్షణ అందుకున్న 140 మంది అభ్యర్థులు రాత పరీక్ష లో ఎంపిక కావాలని కలెక్టర్ సూచించారు. విద్యార్థులు విజయవంతంగా ఎంపిక జరిగినప్పుడే ఇటువంటి శిక్షణ శిబిరాలకు విలువ ఉంటుందని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో సింగరేణి జనరల్ మేనేజర్ లలిత్ కుమార్, ఎన్ టి పి సి జనరల్ మేనేజర్ ప్రవీణ్ చౌహాన్, రామగుండం ఏసిపి ఎం రమేష్, జిల్లా మార్కెటింగ్ అధికారి ప్రవీణ్ రెడ్డి, జిల్లా యువజన క్రీడా శాఖ అధికారి సురేష్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## అరుణాచల యాత్రకు ఖని నుండి ప్రత్యేక బస్..!

- ఖనిలో ఏసీ బస్సును ప్రారంభించిన కరీంనగర్ జోనల్ డైరెక్టర్

**అక్షరవేదం/గోదావరిఖని: జూన్09:** గోదావరిఖని నుండి కరీంనగర్ మీదుగా అరుణాచలం యాత్ర ప్రత్యేక బస్సును కరీంనగర్ జోన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ పి. సోలమాన్, రీజినల్ మేనేజర్ కరీంనగర్ బి. రాజు గోదావరిఖని బస్ స్టాండ్ లో సోమవారం జరిగిన కార్యక్రమంలో అరుణాచలంకు ప్రత్యేక ఏసి రాజధాని బస్సును పచ్చజెండా ఊపి ప్రారంభించారు. తెలంగాణ రాష్ట్ర ఆర్టీసీ బస్సులలో ప్రయాణం సురక్షితమని, ప్రజలు శుభకార్యాలకు ఇతర యాత్రల ప్రయాణానికి ఆర్టిసి బస్సులను ఉపయోగించుకోవాలని సూచించారు. గోదావరిఖని నుండి బయలుదేరిన బస్సు కరీంనగర్ మీదుగా కాణిపాకం, వేలూరు మహాలక్ష్మి గోల్డెన్ టెంపుల్ దర్శనం అనంతరం మంగళవారం రాత్రి అరుణాచలం చేరుకుంటుంది. బుధవారం పౌర్ణమి గిరిప్రదక్షిణ అనంతరం రాత్రి అరుణాచలం నుండి బయలుదేరి అలంపూర్ జోగులాంబ ఆలయ దర్శనం అనంతరం గురువారం రాత్రి గోదావరిఖని చేరుకుంటుంది. ఈ సందర్భంగా బస్ స్టేషన్ ఆవరణలో మొక్కలు నాటారు. అనంతరం టీం-20 సభ్యులతో ప్రత్యేక సమావేశం నిర్వహించి డిపో అభివృద్ధి కోసం పలు సూచనలు, సలహాలు చేశారు. ఈ కార్యక్రమంలో డిపోమేనేజర్ యం.నాగభూషణం, కె. గీతాకృష్ణ, అసిస్టెంట్ మేనేజర్(ట్రాఫిక్), గోదావరిఖని బస్ స్టేషన్ స్టేషన్ మేనేజర్ జి. అమృత, ఆఫీస్ సూపరిండెంట్ శంకరయ్య, అక్కౌంట్స్ సూపరిండెంట్ కె. సదానందం ఇతర ఉద్యోగులు పాల్గొన్నారు.



## జయశంకర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత కంటి ఆపరేషన్లు



**అక్షర వేదం/కాటారం, జూన్ 9 :** ప్రొఫెసర్ జయశంకర్ ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో ఉచితంగా కంటి ఆపరేషన్లు చేయించుటకై, కంటి పొరల సమస్యలతో బాధపడే వృద్ధులు ఆపరేషన్ కొరకై వెళ్ళుటకు ప్రత్యేక బస్సును ఏర్పాటు చేశారు. ఇట్టి బస్సు భూపాలపల్లి నుండి కాటారం మీదుగా కరీంనగర్ లోని చల్మెడ ఆనందరావు హాస్పటల్ వరకు వెళ్లి అక్కడి కంటి వైద్యునితోని కంటి పరీక్షలు చేయించి వారికి తగు మందులు , కంటి అద్దాలు ఇప్పించిఇప్పించిచేసిడాక్టర్ తోని వారి కంటిని పరీక్షించి వారిని కరీంనగర్ లోని చేల్మెడ ఆనందరావు ఆస్పత్రికి తీసుకువెళ్లి వారికి ఉచితంగా కంటి ఆపరేషన్ చేయించి కంటి అద్దాలు ఉచితంగా ఇప్పించడం జరుగుతుందని, పేషెంట్ కు మరియు పేషెంట్ తో వచ్చే వారికి ఉచితంగా భోజన వసతి ఉంటుందని తెలిపారు. ఇవే కాకుండా పండ్లు, పాలు, బ్రెడ్ కూడా ఉచితంగా సరఫరా చేయబడునని వారు తెలియజేశారు. ఇట్టి కంటి ఆపరేషన్ కొరకై వెళ్లేవారు తేదీ 12-6-2025 గురువారం రోజున బస్సు భూపాలపల్లి నుండి కాటారం మీదుగా వెళుతుందని తెలిపారు. ఇంకా ఏమైనా వివరాలు తెలుసుకోవలసిన వారు ఈ ఫోన్ నెంబర్ ని 9440903023 సంప్రదించగలరని తెలియజేశారు.

## ఉచిత మెగా వైద్య చికిత్స కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న జిల్లేల ఆదిత్య రెడ్డి



**అక్షరవేదం/వనపర్తి:** జిల్లా కేంద్రంలో 28వ వార్డు వాణి డిగ్రీ కళాశాలలో వెంగళరావు కాలనీ లో కోట్ల శిరీష రవి ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత మెగా వైద్య చికిత్స శిబిరం కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఏఐపిసి నేషనల్ కోఆర్డినేటర్ వనపర్తి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు డాక్టర్ జిల్లేల ఆదిత్య రెడ్డిని సన్మానించడం జరిగింది.వనపర్తి జిల్లా సోషల్ మీడియా దేవన్న యాదవ్ అబ్దుల్లా అసెంబ్లీ కోఆర్డినేటర్ వినోద్ కుమార్ ధ్యార పోగు నాగార్జున చరణ్ తదితరులు పాల్గొన్నారు.

# స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ తెలంగాణ ప్రవేశాలకు సెలక్షన్‌కు దరఖాస్తుల ఆహ్వానం

**అక్షర వేదం/జయశంకర్ భూపాలపల్లి జూన్ 9:** జిల్లా స్పోర్ట్స్ స్కూల్ సెలెక్షన్స్ 2025-26 స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ తెలంగాణ, హైదరాబాద్, వారి ఆధ్వర్యంలో నడిచే హకీంపేట్, కరీంనగర్, ఆదిలాబాద్ స్పోర్ట్స్ స్కూల్ నందు నాలుగోతరగతి క్లాసులలో ప్రవేశాల కొరకు మండల స్థాయి ఎంపిక మరియు జిల్లా స్థాయి ఎంపికలు నిర్వహించి రాష్ట్ర స్థాయిలో జరుగు ఎంపికలకు విద్యార్థులను జిల్లా యువజన మరియు క్రీడల శాఖ ద్వారా పంపించడం జరుగుతుంది. ఇందుకు సంబందించి ఆసక్తి గల విద్యార్థులు సంబందిత మండల విద్యదికారి (ఎమ్ ఈ ఓ)ని కలిసి వివరాలను తెలుసుకోవాలని సూచించారు. 1.ఎంపికలకు వచ్చే అభ్యర్థుల వయస్సు (4వ తరగతి కొరకు 8-9 సంవత్సరాలలోపు అనగా 01.09.2016 నుండి 31.08.2017 లోపు)2.నాల్గవ తరగతి చదువుతున్న విద్యార్థులు మాత్రమే అర్హులు. 3.మండల స్థాయిలో ఎంపికలు తేది 16 .06.2025 నుండి 19 .06.2025 లోపు నిర్వహించబడుతుంది.4.మండల స్థాయిలో ఎంపికైన 4వ తరగతి విద్యార్థులకు జిల్లా స్థాయి ఎంపికలు తేది:23.06.2024 నాడు నిర్వహించబడును.5.మండల స్థాయి లో 1 0 మంది బాలురు మరియు 1 0 బాలికలను మించకుండా పంపవలెను.6. జిల్లా స్థాయిలో 1 0 మంది బాలురు మరియు 1 0 బాలికల ను ఎంపిక చేసి రాష్ట్ర స్థాయి ఎంపికలకు



పంపించటం జరుగుతుంది.7. రాష్ట్ర స్థాయిలో జరుగు ఎంపిక తేది 1.07 .2024.మండల మరియు జిల్లా స్థాయి క్రీడా పోటిలకు హాజరగు విద్యార్థిని విధ్యార్థులు తీసుకురావలసిన పత్రాలు :1. Age & Study Certificate from present School (Original and Xerox Copy).2. Birth Registration Certificate from MRO/ Panchayat / Municipality / Corporation. (Original and Xerox Copy)3. 5 Latest passport size photographs (color)4. Copies of progress reports of class III (Original and Xerox Copy)5.Aadhar Card (Original and Xerox Copy)6. ommunity certificate (Original and Xerox Copy)మండల స్తాయి, జిల్లా స్థాయి మరియు రాష్ట్ర స్థాయి ఎంపిక కొరకు నిర్వహించబడే పరిక్షలు: 1.Anthropometric:a) ఎత్తు b) బరువు 2.Motor qualities:a) 30 మీటర్స్ ఫ్లేయింగ్ స్టార్ట్ b) స్టాండింగ్ బ్రాడ్ జంప్ c) 6X10 షటిల్ రన్ d) వర్టికల్ జంప్ e) ఫ్లెక్సిబిలిటీ టెస్ట్ f) 1కేజీ. మెడిసిన్ బాల్ పుట్ g) 800 మీటర్స్ రన్3. మెడికల్ టెస్ట్ :ఏజ్ వెరిఫికేషన్.కావున జయశంకర్ భూపాలపల్లి జిల్లా లోని మండల విద్యాశాఖ అధికారులకు మనవి చేయునైనది ఏమనగా వారియొక్క మండలాలకు సంబంధించి ఆసక్తి గల జయశంకర్ భూపాలపల్లి జిల్లాకు చెందిన విద్యార్థిని విధ్యార్థులకు మండల స్తాయి పోటీలు నిర్వహించి తేది:23 .06. 2025 నాడు నిర్వహించు తెలంగాణ రాష్ట్ర స్పోర్ట్స్ స్కూల్ జిల్లా స్తాయి పోటీలకు ప్రాతినిధ్యం వహించుటకు పైన తెలిపిన ధ్రువిక రణ పత్రాలతో జిల్లా స్థాయి పోటీలకు పంపగలరు. మరిన్ని వివరాలకు సి హెచ్ రఘు, 9618011096, యమ్.శివసాగర్ సెల్ నం. 8125113132 లని సంప్రదించగలరు.



## ప్రభుత్వ పాఠశాలలో బడిబాట కరపత్రం ఆవిష్కరణ

**అక్షర వేదం/మహా ముత్తారం, జూన్9:** మండల కేంద్రంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు చేరి ప్రభాకర్ ఆధ్వర్యంలో మండల ఉన్నతాధికారుల సమక్షంలో బడిబాట కరపత్రం ఆవిష్కరణ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎంపీడీవో శ్రీనివాసరావు, ఎంఈఓ రవీందర్ రెడ్డి హాజరయ్యారు. వారు మాట్లాడుతూ... నేటి సమాజంలో విద్యార్థులకు ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్య అందించబడుతుందని గ్రామ ప్రజలు సద్వినియోగ పరుచుకోవాలని కోరారు. ఉచిత విద్యతో పాటు పౌష్టికాహారం మరియు రెండు జతల బట్టలు, పుస్తకాలు, నోట్ బుక్కులు ప్రభుత్వం అందిస్తుందని తెలియజేశారు. మారుతున్న కాలానుగుణంగా ఏ1 ద్వారా విద్యను బోధిస్తూ విద్యారంగాన్ని సమూల మార్పులతో తీర్చి దిద్దుతున్నామన్నారు. గ్రామ ప్రజలు విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలలకు పంపించి గ్రామ అభివృద్ధికి సహకరించాలని అధికారులు కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి సభ్యులు లింగమల్ల దుర్గయ్య, కాళేశ్వరం దేవస్థాన డైరెక్టర్ ముక్కెర రాజమల్లు, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ మాచర్ల శైలజ, ఉపాధ్యాయులు అనిల్, దేవి సింగ్, సంపత్, వేణు, కవిత, అపర్ణ, శారద, తదితరులు పాల్గొన్నారు.

## పేద కుటుంబానికి 30 వేల ఆర్థిక సహాయం

**- మానవత్వాన్ని చాటుకున్న సమ్మక్క సారక్క ఎస్టి యూత్**




**అక్షర వేదం/మహా ముత్తారం, జూన్ 9:** మండలంలోని మీణాజీపేట గ్రామంలో సమ్మక్క సారక్క ఎస్ టి యూత్ ఆధ్వర్యంలో నిరు పేద కుటుంబం అయిన గంగాణవేని శివ కుమార్ వెడ్స్ లక్ష్మి దంపతులకు ఆర్థిక సాయం 30,000 వేల రూపయల ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో పాల్గొన్నావారు గంగాణవీని ఆశోక్,బొచ్చు రాజు,మెడ దేవేందర్, తాడన్ల మల్లేష్,తడాన్ల శివ కుమార్ ,తడన్ల దేవేందర్ ,గంగాణవేణి రమేష్,గంగనవేని రమేష్,గంగనవేణి శ్రీను,గంగానవేని రవీందర్,గంగనవీని మధుకర్,గంగానవేణి సాయిలు ,గంగణవేని ప్రశాంత్,తొలం ప్రశాంత్,కుమ్మరి రాజా బాబు,మెడ రాంచరణ్,చేర్ప రమేష్,చెర్ప రాజు,మడప నగేష్,చర్ప రాము,చర్చ రాజు,మెడ బన్నీ,బొచ్చు సాయి,కుమ్మరి గణేష్ ,గంగణవేణి ఇచ్చి మానవత్వం చూపారు.

## అత్యవసర సమయంలో రక్తదానం చేసిన యువకులు

**అక్షర వేదం/కోరుట్ల జూన్ 9:** కోరుట్ల పట్టణంలోని శ్రీ సాయి న్యూ లైఫ్ హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న సు ల్తాన అను మ హిళకు అత్యవసర చికి త్స నిమిత్తం 2 యూనిట్లు ఒ పాజిటివ్ రక్తం అవసరం అని పేషెంట్ కుటుంబ స భ్యులు డోనర్ కోసం వెతుకుతూ రక్త దా తల అనుసంధాన కర్త మెట్ పల్లి కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షు డు - మహమ్మద్ ఖు తుబద్దీన్ పా షా,ఎనుగందుల ఉదయ్ కుమార్ ని సంప్రదించగా మెట్ పల్లి పట్ట ణం లోని MMM సెల్ పాయింట్ యజ మాని,సామాజిక సేవకుడుచిట్యాల మ హేష్ కి సమాచారం తెలుపగ మహేష్ త నతో పాటు కోరుట్ల పట్టణానికి చెందిన మహేష్ బావ రాచ కొండ రాజవేణు కూ డా రక్తదానం చేస్తాడని ఇద్దరు కలిసి మె ట్ పల్లి పట్టణంలోని బ్లడ్ బ్యాంక్ కి వెళ్లి ర క్తదానం చెయ్యడం జరిగింది.మహేష్, రాజవేణు అత్యవసర సమ యంలో ఒ పాజిటివ్ రక్తం అవసరం అని సోషల్ మీ డియాలో సమాచారం వస్తే ఎక్కడికైనా వెళ్లి రక్తం, ప్లేటెల్ దానం చేసి వస్తారు అ త్య వసర సమయంలో రక్తదానాం చేసి ప్రాణధాతగా నిలిచిన చిట్యాల మహేష్‌ని రాచకొండ రాజవేణు ని బ్లడ్ బ్యాంక్ సిబ్బం ది, ఖుతుబద్దీన్ పాషా,ఉ దయ్ కుమార్,యువజన సంఘాల స భ్యులు, పేషెంట్ బంధువులు, స్నేహితు లు అభినందించారు.




# ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య

- పాఠశాల ప్రధానోపాధ్యాయులు ప్రతాపగిరి శ్రీనివాస్
- ఎంపియుపిఎస్ పంగిడిపల్లిలో బడి బాట కార్యక్రమం
- ఇంటింటికి తిరిగి ప్రభుత్వ పాఠశాలకు పంపాలని విజ్ఞప్తి





**కమలాపూర్, జూన్ 09 (అక్షర వేదం) :** కమలాపూర్ మండలంలోని పంగిడిపల్లి గ్రామంలో సోమవారం ఎంపియుపిఎస్ పంగిడిపల్లి ఉపాధ్యాయ బృందం బడిబాట కార్యక్రమం నిర్వహించారు. ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమంలో భాగంగా ఎంపీ యుపిఎస్ పంగిడిపల్లి ఉపాధ్యాయుల బృందం గ్రామంలోని ఇంటింటికి తిరిగి బడి ఈడు పిల్లలను ప్రభుత్వ పాఠశాలకు పంపించాల్సిందిగా విజ్ఞప్తి చేశారు. తమ పాఠశాల అందిస్తున్న సౌకర్యాలను గురించి వివరించారు. విద్యార్థుల తల్లిదండ్రులకు కరపత్రాల ద్వారా ప్రభుత్వ పాఠశాల ప్రయోజనాలను తెలియజేశారు. విలేజ్ ఎన్ రోల్ మెంట్ రిజిస్టర్ లో విద్యార్థుల వివరాలు పొందుపరిచారు. అనంతరం గ్రామస్తులు విద్యార్థుల తల్లిదండ్రులతో సమావేశం ఏర్పాటు చేశారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు ప్రతాపగిరి శ్రీనివాస్, ఉపాధ్యాయులు కురుమిళ్ళ సారయ్య, అలిగిరెడ్డి రాజేందర్ రెడ్డి, కుమ్మరి కవిత, కత్తి రజిని, వేషాల వెంకట రాజం, కె.శంకర్, అంగన్వాడీ టీచర్స్ జి.రజిత, చామంతి, స్వరూప, ఎపిపిసి చైర్ పర్సన్ రాధ, తల్లిదండ్రులు, గ్రామ పెద్దలు, యువత, పాఠశాల పూర్వ విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## కొరిపల్లి శ్రీనివాస్‌కి జన్మదిన శుభాకాంక్షలు మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

**అక్షర వేదం/ఖమ్మం,జూన్ 9:** డాక్టర్ కొరిపల్లి శ్రీనివాస్ మాదిగ ఆయన పుట్టినరోజు సందర్భంగా మంగళవారం రెవిన్యూ శాఖ మంత్రి శ్రీనివాసరెడ్డి నివాసం వద్ద మర్యాదపూర్వకంగా కలిసిన కోరిపల్లి కి మంత్రి బొక్కే ఇచ్చి శాలువాతో సత్కరించి పుట్టినరోజు శుభాకాంక్షలు చెప్పారు. ఆయురారోగ్యాలతో నూరేళ్లు జీవించాలని ఆశీర్వదించారు జీవితంలో ఉన్నత పదవులు అధిరోహించి ఉన్నత స్థానాన్నికి చేరుకోవాలని మంత్రి ఆకాంక్షించారు. మంత్రి ఆశీస్సులు ఎప్పుడూ తన పై ఉండాలని శ్రీనివాస్ కోరారు అందుకు మంత్రి నవ్వుతూ భుజం తట్టారు అనంతరం తంబూరు దయాకర్ రెడ్డి శ్రీనివాస్ తో కేక్ కట్ చేయించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ ఉప కులాల జేఏసీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు గౌరవరపు డేవిడ్ రాజు తెలంగాణ మాదిగ హక్కుల రాష్ట్ర ఉపాధ్యక్షులు బడిశాల వెంకన్న దండోరా జిల్లా ప్రచార కార్యదర్శి కనకపుడి వీరస్వామి బుడగ జంగాల జిల్లా అధ్యక్షుడు జంగం ఆలేటి చినగంగు డక్కల సంఘం జిల్లా అధ్యక్షుడు అంతోని సురేష్ నాయకులు జంగం నగేష్ కొండపల్లి మధు వెంకన్న చెరుకుపల్లి భద్రయ్య గంగు చిన్న నరసయ్య ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి వీరస్వామి కోటేశ్వరావు తదితరులు పాల్గొన్నారు.



# యాదవుల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ముందుకు సాగుతాం

- యాదవ సంఘం అడహాక్ కమిటీ జగిత్యాల జిల్లా అధ్యక్షుడు గనవేని మల్లేష్ యాదవ్



**అక్షర వేదం/కోరుట్ల జూన్ 9:** జగిత్యాల జిల్లా వ్యాప్తంగా నెలకొన్న యాదవుల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ముందుకు సాగుదా మని యాదవ సంఘం అడహాక్ కమిటీ జగిత్యాల జిల్లా అధ్యక్షుడు గనవేని మల్లేష్ యాదవ్ అన్నా రు.సోమవారం ఇబ్రహీంపట్నం మండలం భర్తీపూర్-మూల రాం పూర్ గ్రామ యాదవ సంఘ భవ నంలో జరిగిన సమావేశంలో జిల్లా కార్యవర్గ సభ్యులు తొట్ల చిన్నయ్య యాదవ్ ,మ్యాదరవేని రామంజనే యులు యాదవ్,అంకం శంకర్ యాదవ్,గుండెల నాగేష్ యాదవ్ లతో కలిసి పాల్గొని సభ్యత్వ నమో దుతో సంఘ బలోపేతం, సమస్య ల పరిష్కారం,న్యాయంగా యాద వులకు దక్కాల్సిన హక్కుల సాధ న తదితర విషయాలు చర్చించా రు.అనంతరం భర్తీపూర్-మూల రాంపూర్ గ్రామాల యాదవ సంఘ సభ్యులు మొత్తం 36 మంది సభ్య త్వం తీసుకోగ వారికి ఇంచార్జిలతో కలిసి సభ్యత్వ రసీదులందించిన జిల్లా అధ్యక్షుడు గనవేని మల్లేష్ యాదవ్ఈ కార్యక్రమంలోభర్తీపూ ర్-మూల రాంపూర్ గ్రామాల పెద్ద మనుషులు ముత్యాల రాములు, ముత్యాల మహేష్,జంగిడి మల్లేష్, బోయపెల్లి మల్లేష్, మహేష్, పెద్ద మల్లేష్,తోగిరి దశరథ్, సంఘ స భ్యులు పాల్గొన్నారు.

# డబ్బా ప్రభుత్వ పాఠశాల -బడి బాట కార్యక్రమం



**అక్షర వేదం/కోరుట్ల జూన్ 9:** జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలం డబ్బ గ్రామం లో బడి బా ట విద్యార్థుల నమోదు కార్యక్రమం ప్రారంభం అయి 4వ రోజు కోనసా గుచున్నది. డబ్బ గ్రామంలో ఉపా ధ్యాయులు ఇంటి -ఇంటికి వెళ్లి బ డి పిల్లల నమోదు కార్యక్రమం చే పట్టారు ఫ్రీ స్కూల్ ఉపయోగించు కోవాలని పిల్లల భవిష్యత్తు కోసం ప్రభుత్వ పాఠశాల లో చదువు కో వాలని, ప్రభుత్వ పాఠశాలలో చ దువుకున్న విద్యార్థుల కు ఉన్నత చదువుల సీట్ల కోసం 24మార్కు లు అదనంగా కలుపుతున్నా రని ఇది ప్రయివేట్ పాఠశాలలో చది విన వారికీ ఈ అవకాశం ఉండదని కేవలం ప్రభుత్వ పాఠశాలలో చది విన వారికే ప్రాధాన్యత ఉంటుందని ఉపాధ్యాయులు తెలిపారు.ఈ కా ర్యక్రమం లో డబ్బ ప్రభుత్వ పాఠ శాల ప్రధాన ఉపాధ్యాయులు తను గుల రమేష్, ఉపాద్యాయులు మం డలోజుఅశోక్ , అల్లకట్టు సత్యనా రాయణ,చిలుముల రాజేష్, ఆడె పు నరేష్,అల్లాడి హరి ప్రసాద్, వే ముల నర్సయ్య,బొల్లు శంకర్ పా ల్గొన్నారు

## సీనియర్ వైద్యులు డా వి.భూంరెడ్డి కన్నుమూత...



**అక్షర వేదం/కరీంనగర్ టౌన్, జూన్ 9:** కరింనగరంలో సీనియర్ వైద్యులు డా వి.భూంరెడ్డి (92) అనారోగ్యం కారణంగా నేడు అనగా 09/06/2025 సాయంత్రం 4.30 ని లకు మరణించడం జరిగింది. వైద్యవిద్యార్థిగా పలు గోల్డ్ మెడల్స్ అందుకున్న భూంరెడ్డి అంతర్జాతీయంగా ఎంతో గుర్తింపు పొంది ఇతర దేశాల నుండి ఎన్నో అవకాశాలొచ్చినా.... మాతృభూమిపై ఉన్న మమకారంతో... ముఖ్యంగా పేదలకు మెరుగ్కైన వ్కెద్య సేవలందించాలనే దృఢమైన సంకల్పంతో... కరింనగర్ ను కేంద్రంగా చేసుకొని తన తొలినాళ్ళలో మహారాష్ట్ర, మధ్యప్రదేశ్, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రజలకు తన సేవలనందించినారు. వీరు మన భారత మొదటి ప్రధాని పండిట్ జవహర్ లాల్ నెహ్రూ కి సర్జరీ చేసిన ఘనత కలిగిన వారు. వీరి దివ్యాత్మకు శాంతి కలగాలని భగవంతున్ని ప్రార్థిస్తూ.... వీరి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సంతాపాన్ని తెలియజేస్తున్నామని సన్నిహితులు, వైద్య సిబ్బంది తెలిపారు.

# చీరలో నభా వయ్యారాలు..

## సో బ్యూటీఫుల్!





ట్రెడిషనల్ లుక్‌లో నభా నటేశ్ మెరిసిపోయింది. సోషల్ మీడియాలో షేర్ చేసిన లేటెస్ట్ ఫొటోషూట్‌లో ఆమె బంగారు రంగు చీర, ఎర్ర మెరూన్ బ్లౌజ్‌తో చక్కగా అలరిస్తోంది. అరుణోదయ కాంతుల్లో సన్నివేశాలుగా కనిపించే ఈ ఫొటోలు ఇప్పుడు అభిమానుల మనసులను గెలుచుకుంటున్నాయి. రెట్రో టచ్‌తో మిళితమైన ఈ లుక్‌తో నభా అందాలను కొత్తగా ఆవిష్కరించింది. ఓ గది మూలలో కూర్చుని పుస్తకం చదివే ఫోటో, మరోక ఫోటోలో బెడ్ పక్కన మెల్లగా తలవంచిన స్టైల్%ొ% ఇలా ప్రతి క్షణాన్ని ఒక సంగీత తరంగంలా రూపొందించింది నభా. ఈ ఫొటోలు ఫోటోగ్రాఫీ పరంగానూ, స్టైలింగ్ పరంగానూ కొత్తగా అనిపిస్తున్నాయి. అంతేకాదు, ఈ లుక్‌కి బ్యాగ్రౌండ్‌లో ప్లే అయిన ఏఆర్ రెహ్మాన్ సంగీతం కలవలిసి మరింత మాయాజాలంగా చేసింది. ఈ లుక్ మాములుగా లేదు నభా నటేశ్ తెలుగులో 'ఇస్మార్ట్ శంకర్' సినిమాతో హిట్ అందుకున్నా, ఆ తరువాత వరుస విజయాల్ని అందుకోలేకపోయింది. ఒకింత గ్యాప్ తర్వాత మళ్లీ 'స్వయంభు' సినిమాతో రీ ఎంట్రీ ఇస్తోంది. 'స్వయంభు'లో నిఖిల్ సరసన యాక్షన్ పీరియాడిక్ డ్రామాలో కనిపించనుంది. ఇక 'డార్లింగ్' మూవీకి సంబంధించి ఇప్పటికే గ్లామర్ షాట్స్ సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి. నభా నటేశ్ నటనపై నమ్మకంతో పాటు, తన ఫిజికల్ లుక్స్‌పైన కూడా బాగా ఫోకస్ పెట్టింది. రెగ్యులర్‌గా జిమ్ చేస్తూ తన ఫిట్‌నెస్‌ను మెయింటైన్ చేస్తోంది. అదే సమయంలో ఫోటోషూట్ల ద్వారా సోషల్ మీడియాలో ఆకర్షణీయమైన ముద్ర వేసుకుంటోంది. తాజాగా వచ్చిన ఈ ట్రెడిషనల్ సిరీస్ కూడా ఆమె ఇమేజ్‌కి కొత్త అర్థం చేకూర్చేలా మారింది ఈ ఫోటోలపై అభిమానుల నుంచి భారీ స్పందన లభిస్తోంది. ట్రెడిషనల్ లుక్స్‌లోనూ ఎంత అందంగా కనిపించవచ్చో నభా మరోసారి నిరూపించిందంటూ, అభిమానుల నుంచి మెచ్చుకునే కామెంట్స్ వినిపిస్తున్నాయి.

# 'ఢీ' సీక్వెల్ రెడీ ?



మంచు విష్ణు 'కన్నప్ప'తో పాన్ ఇండియాలో పరిచయమవుతున్న సంగతి తెలిసిందే. ఈ సినిమా విజయం సాధిస్తే విష్ణు రేంజ్ మారిపోతుంది. తదుపరి అన్ని పాన్ ఇండియా సినిమాలే చేస్తాడు. విష్ణు ఆలోచనలన్నీ అంతర్జాతీయ రేంజ్ లోనే ఉంటాయి. 'కన్నప్ప' సక్సెస్ అయితే ఏకంగా గ్లోబల్ రేంజ్ లోనే ప్లాన్ చేసే అవకాశం ఉంటుంది. 'కన్నప్ప' షూటింగ్ అంతా న్యూజిలాండ్ లోనే చేసిన సంగతి తెలిసిందే. 'కన్నప్ప' కథకు అక్కడ లోకేషన్లు అయితే బాగుంటుందని 80 శాతం చిత్రీకరణ అక్కడే నిర్వహించారు. అదీ కన్నప్ప రేంజ్. ఇప్పటికే ప్రచారం పనులు కూడా ప్రారంభమయ్యాయి. గుంటూరులో రోడ్ షో నిర్వహించారు. భారీ ఎత్తున ప్రేక్షకులు కనిపిస్తున్నారు. ఆ సంగతి పక్కన బెడితే విష్ణు హీరోగా శ్రీనువైట్ల దర్శకత్వంలో 'ఢీ 'సీక్వెల్ చేసే ఆలోచనలో ఉన్నట్లు గతంలోనే ప్రకటించిన సంగతి తెలిసిందే. కానీ ఆ తర్వాత మళ్లీ ఈ టాపిక్ తెరపైకి రాలేదు. సీక్వెల్ విషయంలో వైట్ల కంటే విష్ణు సీరియస్ గానే ఉన్నాడు. ఢీ సక్సెస్ అవ్వడంతో సీక్వెల్ చేస్తే బాగుటుంది? అన్నది విష్ణు ఐడియానే. ఈ నేపథ్యంలో కన్నప్ప రిలీజ్ తర్వాత డీ సీక్వెల్ ఆలోచన చేసే అవకాశం ఉందా? అంటే అవుననే అనాలి. అయితే అది 'కన్నప్ప' రిజల్ట్ మీద ఆధారపడి ఉండొచ్చు. 'కన్నప్ప' సక్సెస్ అయితే విష్ణు వెంటనే ఢీ సీక్వెల్ చేసే అవకాశాలు తక్కువగా ఉంటాయి. ఎందుకంటే 'ఢీ' అనేది రీజనల్ మార్కెట్ సినిమా మాత్రమే. అది పాన్ ఇండియా కంటెంట్ కాదు. ఒకవేళ కన్నప్ప ప్రతికూల ఫలితం సాధిస్తే ఢీ సీక్వెల్ వేగంగా చేసే ఛాన్స్ ఉంటుంది. ప్రస్తుతం శ్రీను వైట్ల కూడా అవకాశాలు లేక ఖాళీగా ఉంటున్న సంగతి తెలిసిందే. ఫాం లో ఉన్నంత కాలం బాగానే కొనసాగాడు. కానీ ఆ తర్వాత చేసిన సినిమాలు సరిగ్గా ఆడ లేదు.






## బాలకృష్ణ అఖండ-2 టీజర్

# రసం బీభత్సం..!

నందమూరి బాలకృష్ణ అభిమానులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న 'అఖండ 2' సినిమా టీజర్ సోమవారం విడుదలైంది. బాలకృష్ణ జన్మదినోత్సవం (జూన్ 10) సందర్భంగా చిత్ర యూనిట్ ఈ ప్రత్యేక కానుకను అభిమానులకు అందించింది. ఈ టీజర్ విడుదలైన కొద్దిసేపటికే సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది, అభిమానుల నుంచి అద్భుతమైన స్పందన వస్తోంది.టీజర్‌లో బాలకృష్ణ తనదైన శైలిలో పవర్‌ఫుల్ డైలాగ్స్‌తో అదరగొట్టారని, ఆయన లుక్ కూడా అభిమానులను విశేషంగా ఆకట్టుకుంటోందని టాక్ వినిపిస్తోంది. దీనికి తోడు, ప్రముఖ సంగీత దర్శకుడు తమన్ అందించిన నేపథ్య సంగీతం టీజర్‌కు ప్రాణం పోసిందని, గూస్‌బంప్స్ తెప్పించేలా ఉందని పలువురు ప్రశంసిస్తున్నారు. బాలకృష్ణ చెప్పిన సంభాషణలు, టీజర్‌లోని విజువల్స్ సినిమాపై అంచనాలను మరింత పెంచాయి.గతంలో బాలకృష్ణ, దర్శకుడు బోయపాటి శ్రీను కాంబినేషన్‌లో వచ్చిన 'సింహా', 'లెజెండ్', 'అఖండ' చిత్రాలు బాక్సాఫీస్ వద్ద భారీ విజయాలను అందుకున్న విషయం తెలిసిందే. ముఖ్యంగా 'అఖండ' చిత్రం సంచలన విజయం సాధించి, బాలకృష్ణ కెరీర్‌లో ఒక మైలురాయిగా నిలిచింది. ఇప్పుడు అదే విజయవంతమైన కాంబినేషన్‌లో 'అఖండ'కు సీక్వెల్‌గా 'అఖండ 2' తెరకెక్కుతుండటంతో సినిమాపై భారీ అంచనాలు నెలకొన్నాయి. ఈ చిత్రంలో సంయుక్త, ఆది పినిశెట్టి తదితరులు కీలక పాత్రలు పోషిస్తున్నారు.

# 'సూపర్ హీరో' చిత్రాలు..

# అప్ కమింగ్ ప్రాజెక్టులు



సూపర్ హీరో చిత్రాలకు ఎలాంటి క్రేజ్ ఉందో అందరికీ తెలిసిందే. సరిగ్గా హ్యాండిల్ చేస్తే కచ్చితంగా సినీ ప్రియులు ఓ రేంజ్ లో ఆదరిస్తారని చెప్పడంలో ఎలాంటి డౌట్ అక్కర్లేదు. ఇప్పటికే సూపర్ హీరో కాన్సెప్ట్ తో వచ్చిన వివిధ సినిమాలు నేషనల్ వైడ్ గా కూడా హిట్స్ అయ్యాయి. ఇండియన్ మూవీ లవర్స్ ను ఆకట్టుకున్నాయి. అయితే సూపర్ హీరో కాన్సెప్ట్ తో రూపొందుతున్న సినిమాలు ఇప్పుడు కొన్ని షూటింగ్స్ ను జరుపుకుంటున్నాయి. మరికొన్ని సెట్స్ పైకి త్వరలో వెళ్లనుండగా.. ఇంకా కొన్ని ప్రాజెక్టుల కోసం చర్చలు జరుగుతున్నాయి. అయితే సూపర్ కాన్సెప్ట్ తో త్వరలో ప్రేక్షకుల ముందుకు రానున్న సినిమాల గురించి ఓ సారి మనం తెలుసుకుందాం. ముందు టాలీవుడ్ సినిమాల విషయానికొస్తే.. యంగ్ హీరో తేజ సజ్జా లీడ్ రోల్ లో డైరెక్టర్ కార్తీక్ ఘట్టమనేని సూపర్ హీరో మూవీ మిరాయ్ ను తెరకెక్కిస్తున్నారు. ఇప్పటికే ఆడియన్స్ లో మంచి అంచనాలు క్రియేట్ చేసుకున్న ఆ సినిమా.. సెప్టెంబర్ 5వ తేదీన వరల్డ్ వైడ్ గా.. పాన్ ఇండియా లెవెల్ లో గ్రాండ్ గా ప్రేక్షకుల ముందుకు రానుంది. ఐకాన్ స్టార్ అల్లు అర్జున్, కోలీవుడ్ ప్రముఖ దర్శకుడు అట్లీ కాంబినేషన్ లో రూపొందుతున్న మూవీ సూపర్ హీరో కాన్సెప్ట్ తో తెరకెక్కుతోందని కొంతకాలంగా ప్రచారం జరుగుతోంది. భారీ వీఎఫ్ ఎక్స్ వర్క్ తో రూపొందనున్న ఆ సినిమా రెగ్యులర్ షూటింగ్ త్వరలోనే ప్రారంభం కానుంది. వచ్చే ఏడాది ప్రేక్షకుల ముందుకు రానుందని టాక్. మెగాస్టార్ స్టార్ చిరంజీవి, బింబిసార ఫేమ్ వశిష్ట కాంబోలో రానున్న సోషియో ఫాంటసీ మూవీ విశ్వంభర.. షూటింగ్ ను ఇప్పటికే కంప్లీట్ చేసుకుంది. ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్ వర్క్స్ జరుగుతుండగా, సినిమాలో సూపర్ హీరో అంశాలు ఉన్నాయని తెలుస్తోంది. 2025 చివర్లలో మూవీ రిలీజ్ కానుందని సినీ వర్గాల్లో టాక్ వినిపిస్తోంది. టాలీవుడ్ లో వీటితోపాటు రవితేజ- మ్యాడ్ ఫేమ్ కళ్యాణ్ శంకర్ మూవీ, ప్రశాంత్ వర్మ అధీర, మహాకాళి చిత్రాలు కూడా సూపర్ హీరో కాన్సెప్ట్ తో రూపొందనున్నాయి! మరోవైపు, బాలీవుడ్ లో క్రిష్-4 సూపర్ హీరో కాన్సెప్ట్ తో తెరకెక్కుతున్న విషయం తెలిసిందే. హృతిక్ రోషన్ లీడ్ రోల్ లో నటిస్తూనే.. దర్శకత్వం వహించనున్నారు. బీ టౌన్ స్టార్ నటుడు అమీర్ ఖాన్ హీరోగా కోలీవుడ్ దర్శకుడు లోకేష్ కనగరాజ్ ఓ సూపర్ హీరో మూవీ తీయనున్నారు. వచ్చే ఏడాది ఆ సినిమా షూటింగ్ స్టార్ట్ కానుంది. శక్తిమాన్ ఫిల్మ్ అడాప్టేషన్ కూడా సూపర్ హీరో కాన్సెప్ట్ తో రానుంది. మొత్తానికి అప్ కమింగ్ సూపర్ హిట్ చిత్రాలు.. ఎలాంటి హిట్స్ అవుతాయో వేచి చూడాలి.

# నితిన్ 'తమ్ముడు'రిలీజ్ డేట్ ఫిక్స్



హీరోనితిన్ నటిస్తున్న తాజా చిత్రం 'తమ్ముడు'. డైరెక్టర్ శ్రీరామ్ వేణు తెరకెక్కిస్తున్న ఈ సినిమాలో సప్తమీ గౌడ, వర్ష బొల్లమ్మ, లయ కీలక పాత్రలు చేస్తున్నారు. తాజాగా ఈ సినిమా ట్రైలర్ గురించి మేకర్స్ అప్డేట్ ఇచ్చారు. ట్రైలర్ అనౌన్స్ మెంట్ వీడియో ను వదిలారు. అందులో ఈ నెల 11న సాయంత్రం 5 గంటలకు ట్రైలర్ విడుదల చేయనున్నట్లు తెలిపారు. దిల్ రాజు నిర్మిస్తున్న ఈ సినిమా జూలై 4 థియేటర్లలో విడుదల కానుంది. కాగా, నితిన్ లాస్ట్ మూవీ 'రాబిన్ హుడ్' తీవ్రంగా నిరాశర్చింది. చాలా రోజులుగా సరైన హిట్ లేని నితిన్.. 'రాబిన్ హుడ్' తో సూపర్ హిట్ కొట్టాలనుకున్నాడు. కానీ ఈ మూవీ ప్లాప్ అయ్యింది. దాంతో ఈ సారి ఎలాగైన హిట్ కొట్టి.. మళ్లీ సక్సెస్ ట్రాక్ ఎక్కాలని నితిన్ భావిస్తున్నాడు. మరి ఈ సినిమా అయినా నితిన్ కు కలిసొస్తుందో లేదో చూడాలి.

# కెరీర్ ఈ స్థాయిలో ఉందంటే అదృష్టమే: అవికా గోర్



యంగ్ హీరోయిన్ అవికా గోర్ గురించి పరిచయం అక్కర్లేదు. చిన్నారి పెళ్లికూతురు సిరియల్లో బాలనటిగా ఎంట్రీ- ఇచ్చి దేశవ్యాప్తంగా మంచి గుర్తింపు సంపాదించుకుంది. తర్వాత హీరోయిన్‌గా అన్నపూర్ణ స్టూడియోస్ నిర్మించిన 'ఉయ్యాల జంపాల' చిత్రంతో టాలీవుడ్‌కి పరిచయమైన అవికా గోర్.. అనంతరం వరుస సినిమాలు తీసినప్పటికి, హీరోయిన్‌గా బారీ స్టార్ డమ్ మాత్రం అందుకోలేకపోయింది. అయనప్పటకి ఈ అమ్మడు ఫలితం ఆశించకుండా లైన్ గా సినిమాలు సిరీస్‌లు తీస్తునే ఉంది. అయితే ఇటీవల ఓ అవార్డ్ ఫంగ్షన్‌లో మాట్లాడిన అవికా కాస్త ఎమోషనల్ కామెంట్స్ చేసింది.. 'బాలికా వధు'తో మొదలైన నా కెరీర్ ఈ స్థాయికి ఎదగడం నిజంగా నా అదృష్టం. ప్రేక్షకులు ఈ రోజు నాకు ఈ స్థాయినిచ్చిన ప్రతి ఒక్కరికి నా కృతజ్ఞతలు. అధికారిక శిక్షణ లేదా చిత్ర పరిశ్రమ నేపథ్యం లేకుండానే ఈ స్టేజ్‌లో ఉన్నాను. కనీసం నాకు ఇంటి నుంచి కూడా సరైన మద్దతు లేదు. అయినా నటిగా ఒక స్థాయికి ఎదిగినందుకు ఆనందంగా ఉంది. మంచి పాత్రలు వచ్చినప్పుడు బాధ్యతగా నటించి విజయం అందుకునేలా చేయడం ఆర్టిస్టు బాధ్యత. టె-లివిజన్ లేదా సినిమా ఏదైనా సరే నేను ఒకే విధంగా పని చేస్తాను. నేను దానిని తేలికగా తీసుకోలేను. ఎలాంటి సవాళ్లనైనా ఎదుర్కొని ఒడిదుడుకులను అధిగమించి అనుకున్న స్థాయికి చేరతానని తెలిపింది అవికా.